## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనను్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 93 మంగళవారం, జూలై 2, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. కోర్టు ఆమెకు బెయిల్‌ను నిరాకరించింది. ఈడీ, సీబీఐ... రెండు కేసుల్లోనూ ఆమె బెయిల్ పిటిషన్లను హైకోర్టు తిరస్కరించింది. మద్యం పాలసీ కేసులో మొదట ఈడీ, ఆ తర్వాత సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. కానీ ఆమెకు నిరాశ ఎదురైంది. దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. మూడు నెలలకు పైగా ఆమె తీహార్ జైల్లో ఉంటున్నారు. ఈ క్రమంలో సీబీఐ, ఈడీ కేసుల్లో కవిత రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. అక్కడ బెయిల్ రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. ఇక ఇప్పుడు బెయిల్ కోసం కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి.

## 6న హైదరాబాద్‌లో కలుద్దాం!: రేవంత్‌రెడ్డికి చంద్రబాబు లేఖ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం లేఖ రాశారు. ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన అంశాలను పరిష్కరించుకుందామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు ఈ నెల 6న హైదరాబాద్‌లో సమావేశమవుదామని ప్రతిపాదన చేశారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయని... ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారమవుతాయని ఏపీ సీఎం ఆ లేఖలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను ఆ లేఖలో ప్రస్తావించారు. ఇచ్చిన విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిదన్నారు. పరస్పర సహకారం... తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి అంకితభావం, నాయకత్వం తెలంగాణ ప్రగతికి, అభివృద్ధికి తోడ్పడుతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.



## గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే..

### ఎమ్మెల్యే సంజయ్‌కు కేటీఆర్ చురకలు

జగిత్యాల: గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలకు పట్టిన శని పోయిందని నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తుందని తెలిపారు. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరని అన్నారు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమేనని తెలిపారు. కార్యకర్తలు ఎమ్మెల్యేను తయారు చేశారు కానీ.. ఎమ్మెల్యే, కార్యకర్తలను తయారు చేయలేదని తెలిపారు. వేల మంది కష్టపడితే ఎమ్మెల్యే అయిన వ్యక్తి ఇప్పుడు దొంగల్లో కలిశాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి పోయిందని


(మిగతా 2వ పేజీలో)


# 4న తెలంగాణ కేబినెట్ విస్తరణ?

**రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిసిన సీఎం రేవంత్ .. అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందంటున్న గాంధీభవన్ వర్గాలు**

**అందుబాటులో ఉండాల్సిందిగా గవర్నర్‌ను కోరిన సీఎం రేవంత్!.. ఈ దఫా నాలుగు బెర్తులు భర్తీ చేసే అవకాశం**

**రాజగోపాల్, సుదర్శన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి పేర్లు దాదాపు ఖరారు .. ప్రేంసాగర్‌రావు, వివేక్‌లో ఒకరికి చాన్స్**

**నేడు లేదా రేపు ఢిల్లీకి సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్! .. తుది జాబితాపై అధిష్టానంతో చర్చలు**

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్టు తెలుస్తోంది. జూలై మొదటి వారంలో కేబినెట్ విస్తరణ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో చెప్పిన నేపథ్యంలో.. ఈ నెల 4న మరికొంత మందిని మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశముందని సమాచారం. ఈ మేరకు పార్టీ అధిష్టానం కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. సీఎం సోమవారం రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ కావడాన్ని కూడా ప్రస్తావిస్తున్నాయి. కేబినెట్ విస్తరణ గురించి గవర్నర్‌కు రేవంత్ చెప్పారని, 4న అందుబాటులో ఉండాల్సిందిగా కోరారని తెలుస్తోంది. రాధాకృష్ణన్ జార?ండ్ గవర్నర్‌గా, పుదుచ్చేరి ఇన్‌చార్జి లెఫ్టినెంట్ గవర్నర్‌గా సైతం వ్యవహరిస్తుండడంతో ఈ విజ్ఞప్తి చేసినట్టు సమాచారం. హైకమాండ్ పిలుపు: మంత్రివర్గ కూర్పు గురించి రాజకీయ వర్గాల్లో అనేక ఊహాగానాలు కొనసాగుతుండగా, కాంగ్రెస్ హైకమాండ్ నుంచి రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలకు మరోమారు పిలుపు వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఢిల్లీ వెళ్లనున్నారు. అధిష్టానం ఇచ్చిన సమయాన్ని బట్టి మంగళ లేదా బుధవారం వారు హస్తిన చేరుకుంటారని తెలుస్తోంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన తుది జాబితాకు ఆమోదముద్ర వేస్తారని, తుది దఫా చర్చల్లో భాగంగా ఇప్పటివరకు స్పష్టత రాని ఒకట్రెండు బెర్తుల విషయంలో నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పి.సుదర్శన్‌రెడ్డి, వాకిటి శ్రీహరిల పేర్లు దాదాపు ఖరారయ్యాయని, ప్రేంసాగర్‌రావు, వివేక్‌లలో ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై చర్చలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ దఫా నాలుగు బెర్తులు భర్తీ చేస్తారని, ముస్లిం మైనార్టీల కోసం ఒక బెర్తు, ఎస్టీల కోసం మరో బెర్తును ఖాళీగా ఉంచవచ్చని తెలుస్తోంది. ఢిల్లీలో చర్చల అనంతరం ఈ విషయంలో మరింత స్పష్టత రానుంది.

**నాలుగో వారంలో బడ్జెట్ భేటీ!**

సీఎం రేవంత్‌రెడ్డి సోమ వారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్



సీపీ రాధాకృష్ణన్‌తో దాదాపుగా రెండు గంటల పాటు భేటీ అయ్యారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. కాగా సీఎం పలు అంశాలను గవర్నర్ దృష్టికి తెచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణతోపాటు ముఖ్యంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై చర్చించినట్టు తెలిసింది. ఈ నెల 22న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన పక్షంలో 23, 24 తేదీల్లో..ఒకవేళ 23న కేంద్రం బడ్జెట్ పెట్టినట్లైతే 24 లేదా 25 తేదీల్లో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టవచ్చని, ఇందుకు అనుగుణంగా అసెంబ్లీ నోటిఫికేషన్ జారీ అవుతుందని సమాచారం.

**231 మంది జీవిత ఖైదీల విడుదలకు ఆమోదం**

వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 231 మంది జీవిత ఖైదీల విడుదలకు ప్రభుత్వం చేసిన సిఫారసులను ఆమోదిస్తూ గవర్నర్ సంతకాలు చేసినట్టు తెలిసింది. ఈ మేరకు ఖైదీల విడుదలకు మార్గదర్శకాలను


(మిగతా 2వ పేజీలో)




## కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు

హైదారాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. విద్యుత్ కమిషన్ విచారణను రద్దు చేయాలంటూ ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ వాదనలతోనే ఏకీభవించిన హైకోర్టు ధర్మాసనం.. కేసీఆర్ పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు సోమవారం ఉదయం వెల్లడించింది. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్, జస్టిస్ నరసింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ వేసింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్‌కు విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు సైతం జారీ చేసింది. దీంతో.. ఆయన హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, దీని విచారణ అర్హతపై ఇరు వర్గాలు వాదనలు వినిపించాయి. విద్యుత్ కొనుగోళ్లలో ఎక్కడా అవకతవకలు జరగలేదని.. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కమిషన్ ఏర్పాటైందని కేసీఆర్ తరఫు న్యాయవాది ఆదిత్య సోంధీ వాదించారు. అయితే.. పద్ధతి ప్రకారమే విచారణ జరుగుతోందని, ట్రాన్స్‌కో జెన్‌కో అధికారుల్ని సైతం విచారించిందని,ఈ పిటిషన్‌కు


(మిగతా 2వ పేజీలో)




## మీరు హిందువులు కాదు!

మీరు హింస, ద్వేషం వ్యాపింపజేస్తున్నారు

అధికార పక్షానికి 24 గంటలూ అదే పని

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు


2లో


## పెన్షన్ల చరిత్రలోనే తొలిసారి 7వేలు చేతికి..

యజ్ఞంలా 'ఎన్టీఆర్ భరోసా' కార్యక్రమం

ఉదయం 5.30కల్లా కదిలిన సచివాలయాల ఉద్యోగులు

రాత్రి 8 గంటల కల్లా 94.75 శాతం మందికి..

వలంటీర్లు లేకున్నా సాఫీగా కార్యక్రమం

ఉద్యోగులపై జగన్‌వి అబద్ధాలని తేలిపోయిన వైనం

పెనుమాకలో బాబు, పిఠాపురంలో పవన్ పంపిణీ


2లో








# పంచాయతీ అవినీతిపై విచారణ జరపాలి?

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 1 : ఏలూరు జిల్లా కామరపు కోట మండలం గ్రామం తడికలపూడి. పంచాయతీ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రోజు రోజుకి వెలుగులోకి వస్తున్నాయి , పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరపాలని గ్రామస్తులు మండిపడుతున్నారు, తడికలపూడి గ్రామపంచాయతీలో నందు గల ప్రైవేట్ స్కూల్ కి ఎటువంటి పన్నులు వేయకుండా వాటిని లంచా ల రూపంలో తీసుకుంటున్నారని కొన్నిఆరోపణలు ప్రైవేట్ స్కూల్ సంబంధించి డిమాండ్ బుక్కు నందు జీరో డిమాండు చూపిస్తున్నారు, గత ఏడు సంవత్సరాలుగా ఒకే పంచాయతీలో నందు విధులు నిర్వహిస్తున్నారు ఆయనకు ఎటువంటి బదిలీలు ఉండవని మధ్యలో రెండు నెలలు మాత్రమే ఇదే మండలంలో వేరే పంచాయతీలో పనిచేసి మరల తడికలపూడి పంచాయతీకి రావాల్సిందే ఈ పంచాయతీలో మూడు ప్రైవేటు స్కూల్ ఉన్నవి దీనిపై ఎటువంటి పన్ను లేకుండా నిధులు నిర్వహిస్తున్నారా ఈ పంచాయతీ సెక్రెటరీ అని గ్రామస్తులు మండిపడుతున్నారు గత ప్రభుత్వంలో ఎన్నో అన్యాయం జరిగినవి దీనిపై పూర్తి విచారణ పంచాయతీ జిల్లా అధికారి బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు,

**జనసముద్రం న్యూస్ స్పెషల్ స్టోరీ తర్వాత భాగం**

## కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు

అసలు విచారణ అర్హత లేదని ప్రభుత్వం తరుపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. దీంతో ఏజీ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు కేసీఆర్ రిట్ పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో గులాబీ బాస్ తర్వాత ఏం చేయబోతున్నారో? అనే ఆసక్తి నెలకొంది.



## మీరు హిందువులు కాదు!

న్యూఢిల్లీ, జూలై 1: బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్ధాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. తాము హిందువులమని చెప్పుకొంటున్న వారు నిత్యం హింస, విద్వేష వ్యాప్తికి పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ, ఆర్‌ఎసఎస్, ప్రధాని మోదీ వీరెవరూ మొత్తం హిందూ సమాజానికి ప్రతినిధులు కాదని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం మధ్యాహ్నం సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదాలో తొలిసారిగా మాట్లాడారు. సందర్శకుల గ్యాలరీ నుంచి తల్లి సోనియా, సోదరి ప్రియాంక చూస్తుండగా సుదీర్ఘంగా గంటా 40 నిమిషాలపాటు ప్రసంగించారు. ఆయన మాట్లాడటానికి లేవగానే బీజేపీ సభ్యులు జైశ్రీరాం అని, విపక్ష సభ్యులు జైసంవిధాన్ అని పోటాపోటీ నినాదాలు చేశారు. ప్రసంగంలో భాగంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సభలో తీవ్ర దుమారం చెలరేగింది. మొత్తం అధికారపక్షం లేచి నిలబడింది. స్వయంగా ప్రధాని మోదీ రెండుసార్లు, మధ్యలో ఐదుగురు మంత్రులు ఒక్కోసారి రాహుల్ ప్రసంగానికి అడ్డుపడ్డారు. అయితే, రాహుల్ ఎక్కడా తలొగ్గకుండా తన ప్రసంగ ధాటిని కొనసాగించారు. ధైర్యం గురించి అన్ని మతాలు చెప్పాయని, ఖురాన్ కూడా నిర్భీతిని ప్రబోధించిందని, దువా(ఆశీస్సుల) కోసం లేచే చేతిలో కనిపించేది అభయ ముద్రేనని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా రాహుల్ సభలో శివుడు, జీసస్, గురునానక్ చిత్రాలను ప్రదర్శించారు. హిందూత్వం, ఇస్లాం, సిక్కు, క్రైస్తవం, బౌద్ధ, జైన మతాలు నిర్భీతిని ప్రబోధించాయని గుర్తు చేశారు. వీళ్లందరూ భయపడొద్దు.. భయపెట్టొద్దు అని చెప్పారన్నారు. పరమ శివుడు కూడా ఎవరికీ భయపడొద్దు, ఎవర్నీ భయపెట్టొద్దని అభయ హస్తాన్ని చూపుతున్నాడని, అహింసను ప్రబోధిస్తున్నాడని దేవుడి చిత్రాన్ని చూపిస్తూ అన్నారు.

# 4న తెలంగాణ కేబినెట్ విస్తరణ?



ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇలావుండగా గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల పేర్లను సిఫారసు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం గతంలో రెండుసార్లు గవర్నర్ ఆమోదానికి పంపించింది. పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని సీఎం కోరినట్లు తెలిసింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు డి.రాజేశ్వర్‌రావు, ఫారూక్ హుస్సేన్‌ల పదవీకాలం 2023 ఏప్రిల్ 27తో ముగిసిపోగా, అప్పటినుంచి ఈ రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణలను ప్రతిపాదించగా, వీరికి తగిన అర్హతలు లేవంటూ నాటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరాం, ఆమీర్ అలీఖాన్‌ల పేర్లను ప్రతిపాదించగా ఆమె వెంటనే ఆమోదించారు. దీనిని సవాలు చేస్తూ దాసోజు, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు వారి నియామకాన్ని రద్దు చేసింది. అయితే రాష్ట్ర మంత్రివర్గం మళ్లీ కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల పేర్లనే ప్రతిపాదించింది.

**పెండింగ్ బిల్లులు ఆమోదించండి**

ధరణి స్థానంలో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నామని గవర్నర్‌కు ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిసింది. ఆర్డినెన్స్ రూపంలో ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తామని, ఆమోదించి సహకరించాలని కోరినట్టు సమాచారం. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ఆమోదిస్తామని వివరించారు. మరోవైపు మున్సిపాలిటీల చట్ట సవరణకు సంబంధించిన రెండు బిల్లులు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, ప్రైవేటు వర్సిటీల బిల్లులు దీర్ఘకాలంగా రాజ్‌భవన్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, వీటినీ ఆమోదించాలని రేవంత్ కోరినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై శాఖల వారీగా నివేదికలను సైతం త్వరలో విడుదల చేస్తామని చెప్పినట్లు సమాచారం.

# గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే..

ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చిందన్నారు. ‘అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా..? రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం..వియ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు. ఎమ్మెల్యే సంజయ్‌కు దమ్ముంటే పదవికి రాజీనామా చేయాలి. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేది కాంగ్రెస్ పార్టీనే. దేశంలో ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెసే. దేశంలో ఎన్నో ప్రధాన పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిని చవిచూశాయి. స్థానిక సంస్థల్లో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే. రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయి. జగిత్యాల ఎమ్మెల్యే తనకు తానే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడు. 2014 తర్వాత రేవంత్ రెడ్డి 50 లక్షలతో ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ అడ్డంగా దొరికి జైలుకు పోయాడు. మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశాడు. టీడీపీ, బీఎస్పీ నుంచి మూడింట రెండొంతుల మంది మన పార్టీలో రాజ్యాంగబద్ధంగా విలీనం అయ్యారు. మనం రాజ్యాంగాన్ని, చట్టాన్ని తుంగలో తొక్కలేదు. 2014లో టీడీపీ నుంచి 15 మంది గెలిస్తే 10 మంది, బీఎస్పీ నుంచి గెలిచిన ఇద్దరు కలిసి బీఆర్ఎస్‌లో విలీనం అయ్యారు. 2018లో కాంగ్రెస్ నుంచి 18 మంది గెలిస్తే.. 12 మంది చేరారు. రాజ్యాంగబద్ధంగా మూడింట రెండొంతుల మంది చేరారు. ఒక్కొక్కరు వచ్చి కండువా కప్పుకోలేదు. ఆ పని కేసీఆర్ చేయలేదు అని కేటీఆర్ వివరించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలను కుక్కల మాదిరి రాళ్లతో కొట్టి చంపాలని రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడారు. మరి ఇప్పుడు ఎవరు పిచ్చికుక్క.. ఎవర్నీ రాళ్లతో కొట్టిచంపాలి. మీ చెమట, మీ రక్తం ధారపోసి గెలిపించాక పార్టీ ఫిరాయింపులు చేస్తే అలాంటి వారిని రాళ్లతో కొట్టిచంపమని రేవంత్ రెడ్డే చెప్పాడు. మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..? ఎవర్నీ రాళ్లతో కొట్టాల్సిన అవసరం లేదు కానీ.. రేవంత్ రెడ్డి నీవు మొగోడివి అయితే.. నీకు దమ్ముంటే తీసుకున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రా.. ఓట్లతో కొట్టి ఆ ఆరుగురిని రాజకీయంగా శ్వాశతంగా సమాధి చేసే బాధ్యత తెలంగాణ సమాజం తీసుకుంటది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పెన్షన్ల చరిత్రలోనే తొలిసారి 7వేలు చేతికి..

న్యూఢిల్లీ, జూలై 1 : బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్ధాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. తాము హిందువులమని చెప్పుకొంటున్న వారు నిత్యం హింస, విద్వేష వ్యాప్తికి పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ, ఆర్‌ఎసఎస్, ప్రధాని మోదీ వీరెవరూ మొత్తం హిందూ సమాజానికి ప్రతినిధులు కాదని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం మధ్యాహ్నం సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదాలో తొలిసారిగా మాట్లాడారు. సందర్శకుల గ్యాలరీ నుంచి తల్లి సోనియా, సోదరి ప్రియాంక చూస్తుండగా సుదీర్ఘంగా గంటా 40 నిమిషాలపాటు ప్రసంగించారు. ఆయన మాట్లాడటానికి లేవగానే బీజేపీ సభ్యులు జైశ్రీరాం అని, విపక్ష సభ్యులు జైసంవిధాన్ అని పోటాపోటీ నినాదాలు చేశారు. ప్రసంగంలో భాగంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సభలో తీవ్ర దుమారం చెలరేగింది. మొత్తం అధికారపక్షం లేచి నిలబడింది. స్వయంగా ప్రధాని మోదీ రెండుసార్లు, మధ్యలో ఐదుగురు మంత్రులు ఒక్కోసారి రాహుల్ ప్రసంగానికి అడ్డుపడ్డారు. అయితే, రాహుల్ ఎక్కడా తలొగ్గకుండా తన ప్రసంగ ధాటిని కొనసాగించారు. ధైర్యం గురించి అన్ని మతాలు చెప్పాయని, ఖురాన్ కూడా నిర్భీతిని ప్రబోధించిందని, దువా(ఆశీస్సుల) కోసం లేచే చేతిలో కనిపించేది అభయ ముద్రేనని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా రాహుల్ సభలో శివుడు, జీసస్, గురునానక్ చిత్రాలను ప్రదర్శించారు. హిందూత్వం, ఇస్లాం, సిక్కు, క్రైస్తవం, బౌద్ధ, జైన మతాలు నిర్భీతిని ప్రబోధించాయని గుర్తు చేశారు. వీళ్లందరూ భయపడొద్దు.. భయపెట్టొద్దు అని చెప్పారన్నారు. పరమ శివుడు కూడా ఎవరికీ భయపడొద్దు, ఎవర్నీ భయపెట్టొద్దని అభయ హస్తాన్ని చూపుతున్నాడని, అహింసను ప్రబోధిస్తున్నాడని దేవుడి చిత్రాన్ని చూపిస్తూ అన్నారు.

**మీరు హిందువులే కాదు..**

తమను హిందువులుగా చెప్పుకొనే వాళ్లు 24 గంటలూ విద్వేషాన్ని, హింసను, అబద్ధాలను వ్యాపింపజేయడమే పనిగా పెట్టుకున్నారని బీజేపీ సభ్యుల వైపు వేలు పెట్టి చూపిస్తూ రాహుల్ అన్నారు. బీజేపీ సభ్యులు ఆగ్రహంతో లేచి నిలబడగానే మీరు హిందువులే కాదు అని మరింత గట్టిగా చెప్పారు. సత్యానికి కట్టుబడి ఉండాలని, వెనక్కి తగ్గొద్దని, సత్యం మాట్లాడటానికి భయపడొద్దని హిందూమతంలో రాసి ఉందన్నారు. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ జోక్యం చేసుకున్నారు. “ఇది చాలా తీవ్రమైన విషయం. మొత్తం హిందువులను హింసావాదులనడం తీవ్రమైన విషయం” అన్నారు. దానికి రాహుల్ బదులిస్తూ, “బీజేపీ, మోదీయే మొత్తం హిందూ సమాజం కాదు. ఆరెస్సెస్ మొత్తం హిందూ సమాజం కాదు. హిందూత్వాన్ని బీజేపీకి కాంట్రాక్టు రాసివ్వలేదు” అన్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దేవుళ్ల పటాలను సభలో చూపించడం మీద అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించడానికి అనుమతి లేదని చెప్పారు. బీజేపీ మైనారిటీలను బెదిరిస్తోందని, ముస్లిములు, సిక్కులు, క్రైస్తవులకు వ్యతిరేకంగా విద్వేషాన్ని, హింసను ప్రేరేపిస్తోందని రాహుల్ ఆరోపించారు. సభలో



తాను మాట్లాడేటప్పుడు మోదీ ఎందుకు సీరియస్‌గా ఉంటారని రాహుల్‌గాంధీ ప్రశ్నించగా, విపక్ష నేతను సీరియస్‌గా తీసుకుంటామని, ఆ పదవిని గౌరవించడం రాజ్యాంగం తనకు నేర్పిందని మోదీ అన్నారు. కాగా, మణిపూర్‌ను అంతర్యుద్ధం స్థాయికి తీసుకెళ్లిన మోదీ ఇంతవరకు ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదని రాహుల్ అన్నారు. అగ్నివీర్ పథకంతో సైనికులను వాడుకొని వదిలేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. భారత్ అనే భావన మీద, రాజ్యాంగం మీద బీజేపీ పూర్తి స్థాయిలో ఒక పద్ధతి ప్రకారం దాడి చేస్తోందని రాహల్‌గాంధీ ఆరోపించారు. చాలామంది విపక్ష నేతల మీద వ్యక్తిగత దాడికి పాల్పడ్డారని, కొందరు ఇప్పటికీ జైళ్లలో ఉన్నారని పరోక్షంగా కేజ్రీవాల్ అరెస్టును ప్రస్తావిస్తూ చెప్పారు.

**అవసరమైతే మోదీ పాదాలకు నమస్కరిస్తా**

సభలో రాహుల్‌కు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు మధ్య కూడా సంవాదం జరిగింది. స్పీకర్ తనతో కరచాలనం చేసినపుడు నిటారుగా నిలబడ్డారని, మోదీతో కరచాలనం చేసినపుడు పూర్తిగా తల వంచారని రాహుల్ ప్రస్తావించారు. దాంతో బీజేపీ సభ్యులు భగ్గుమన్నారు. సభాపతి మీదే రాహుల్‌గాంధీ ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అమిత్‌షా మండిపడ్డారు. ప్రధాని సభా నాయకుడని, పెద్దలు నేర్పిన విలువలను అనుసరించి, వయసులో తనకన్నా పెద్దవాడైన మోదీకి తలవంచానని స్పీకర్ బదులిచ్చారు. అవసరమైతే పాదాలకు కూడా నమస్కరిస్తానన్నారు. రాహుల్‌గాంధీ స్పీకర్ అభిప్రాయాన్ని గౌరవిస్తున్నా అంటూనే సభలో స్పీకర్ కన్నా ఎవరూ పెద్ద కాదని గుర్తు చేయదలచుకున్నానని చెప్పారు. మొత్తం విపక్షం తరపున స్పీకర్‌కు తల వంచుతున్నానని అన్నారు. అదే సమయంలో స్పీకర్ ఎవరి ముందూ తలవంచరాదని విజ్ఞప్తి చేశారు.

# నీట్.. కమర్షియల్

### జాతీయ స్థాయి పేరుతో అడ్మిషన్లు కేంద్రీకృతం చేశారు

### లీక్‌పై చర్చకు ఒకరోజును కేటాయించాలి: రాహుల్‌గాంధీ

### రాష్ట్రపతి ప్రసంగం ధన్యవాద తీర్మానంపై చర్చ ఉండగా వేరే అంశానికి సమయం కుదరదన్న రాజ్‌నాథ్, స్పీకర్

### నిరసనగా లోక్‌సభ నుంచి ‘ఇండియా’ ఎంపీల వాకౌట్

న్యూఢిల్లీ, జూలై 1: మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్ష మొత్తం కమర్షియల్‌గా మారిపోయిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ధనవంతుల పిల్లల కోసమే దాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఎగ్జామ్ పేరు(కోచింగ్ నుంచి అక్రమాల వరకు)తో వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని వ్యాఖ్యానించారు. నీట్ ఎంతమాత్రం ప్రొఫెషనల్ పరీక్ష కాదన్నారు. జాతీయ స్థాయి పరీక్ష పేరుతో మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలను కేంద్రీకృతం చేశారని విమర్శించారు. ఓ విద్యార్థి నీట్‌లో మంచి ర్యాంకు సాధించినా డబ్బు లేకపోతే కాలేజీలో చేరలేని పరిస్థితి ఉందన్నారు. సోమవారం లోక్‌సభ




ప్రారంభం కాగానే, రాహుల్ నీట్ పేపర్ అంశాన్ని లేవనెత్తారు. నీట్ ప్రశ్నపత్రం లీకైన వ్యవహారంపై చర్చకు ప్రత్యేకంగా ఒకరోజును కేటాయించాలని డిమాండ్ చేశారు. “నీట్ పేపర్ లీక్ ప్రభావం లక్షలాది మంది విద్యార్థులపై పడింది.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

## ప్రభుత్వ హాస్పిటల్ మూడు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలి.




జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూలై 1:అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల మూడు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలనీ కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒక్కతో తేదీన జీతాలు వేస్తున్నామని చెప్తున్నారు. మరి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి అన్యాయం చేసేరో చెప్పాలని అన్నారు. గత మూడు నెలలుగా కార్మికులకు జీతాలు రావడం లేదని అనేక సార్లు వైద్య అధికారులకు, ఏజిల్ సంస్థ యాజమాన్యానికి చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ ఆగస్టు లోపు చేస్తామని ప్రకటించారో అదే పద్ధతిలో మిగితా హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని అన్నారు, కౌలు రైతు లకు వర్తింప చేస్తామని అన్నారు. కౌలు రైతులకు ఎలా ఇస్తారో విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు క్వింటల్ కు 500 బోనస్ ఇవ్వాలి, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం 30 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలిస్తామని, జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలలైనా జాబ్ కేలండర్ ఎందుకివ్వలేదు? ఆ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. కనీసం 30 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1కు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ కు అవకాశం ఇవ్వాలని అన్నారు. గురుకులాల్లో టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు పెన్షన్ 2 వేల నుండి 4వేలకు పెంచి ఇస్తామని అన్నారు కానీ ఇప్పటి వరకు ఇవ్వక పొగ గత 3నెలలు నుండి పెన్షన్ రాక వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు 2500 భృతి ఇవ్వాలని అన్నారు. ఉద్యమకారులకు 250 చ. గ. స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా ప్రతి కుటుంబానికి 500 కె గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇవ్వాలి.విద్యాజ్యోతి పథకం అమలు చేసి %ాజ,ాు% విద్యార్థులు 10%ష్ట్ర% పాసైత్ 10వేలు ఇస్తామని అన్నారు తక్షణమే అమలు చెయ్యాలని అన్నారు.ఇల్లు లేని వారికీ 5 లక్షలు ఇవ్వాలి ఇంటి స్థలం లేని వారికీ స్థలం మరియు 5లక్షలు ఇల్లు నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలనీ కోరుతున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావడానికి అనేక హామీలు ఇచ్చింది. అధికారంలో కి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు షరతులు పెట్టుతున్నారు ఇది సరైంది కాదని భవిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు పెట్టకుండా అన్నిరకాల ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. లేదంటే అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపులు ఇస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, ప్రశాంత్ కుమార్, బేక్కంటి రమేష్, బద్రి నేత, కార్మిక సంఘ నాయకులు అరుణ్, కళావతి, శారదా సరళ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

## ఎంఆర్ పిఎస్ మరియు ఎంఎస్ పి నాయకులు..



దామరచర్ల మండలం.జులై 1.(జన సముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన ఎంఆర్ పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథులుగా ఎంఎస్ పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ,మరియు ఎంఆర్ పిఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి సంద్ర నాగరాజు మాదిగలు హాజరయ్యారు,అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ మరియు 59 ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలను అందించేందుకు కోసం ఏర్పడినటువంటి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జూలై 7న 30 ఏళ్లు నిండుతున్న సందర్భంగా మహాజననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మన భారత దేశ ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా అతి త్వరలో వర్గీకరణను చేయబోతున్నారు,కాబట్టి ఆ ఫలాలను అందుకునేందుకు అతి సమీపంలో ఉన్న మనం ఈ 30 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునే కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గం,మండలం మరియు గ్రామస్థాయిలలో జండా దిమ్మెలు ఏర్పాటు అలాగే జులై 7న జండా ఆవిష్కరణలు చేస్తూ ఎంఆర్ పిఎస్ సాధించిన విజయాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లేందుకు జరిపే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయడం కోసం ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు ఆకారపు గోపాల్,కోట చంద్రబాబు,రమేష్ బాబు,బంగారయ్య,లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు డ్రైనేజ్ మరియు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

## దామరచర్ల సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్



దామరచర్ల మండలం.జులై 1.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్డు,డ్రైనేజ్ మరియు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు,అనంతరం మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండలం రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న మండలంగా రాష్ట్రంలోనే పేరు గావిస్తా ఉంది,కానీ ఇక్కడ సౌకర్యాలు అంతంత మాత్రమే నార్కెట్ పల్లి - అద్దంకి హైవేపై సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన మండల కేంద్రంలో ఉదయం సాయంత్రం సమయంలో ట్రాఫిక్ భారీగా పెరగడం వలన యాక్సిడెంట్లు అవుతున్నాయి,అదేవిధంగా డ్రైనేజీ లేకపోవడంతో వర్షం పడినప్పుడు రోడ్డుపై సుమారు మోకాళ్ళ లోతు రోడ్డుపై నీళ్ళు ఆగుతున్నాయి,దామరచర్ల జనాభా సుమారు 50 వేల జనాభా అదేవిధంగా యాదాద్రి పవర్ ప్లాంట్ పనిచేసే ఆరు ఏడు రాష్ట్రాల కార్మికులు ఇక్కడనే నివసిస్తున్నారు,మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు లేకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు,కావున సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు,అదేవిధంగా ఒక ప్రత్యేకమైనటువంటి బస్ స్టాప్ ను కూడా ఏర్పాటు చేయాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి,దయానంద్,పార్టీ నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర

# డాక్టర్స్ డే రోజు డాక్టర్స్ కి ఘనంగా సన్మానం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :1జాతీయ డాక్టర్స్ డే సందర్బంగా స్థానిక డాక్టర్లు శంకర్ నాయక్, డా "లయన్ చంద్రశేఖర్ రెడ్డి, డా" జనార్ధనరావు అల్ల లను శాలువలతో సన్మానం చేయడం జరిగినది మరియు వారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసినారు. అధ్యక్షులు లయన్. కూరెళ్ల కృష్ణ చారి మాట్లాడుతూ డాక్టర్ దేవుడితో సమానం, అమ్మా, నాన్న జన్మనిస్తే అనంతరం మనలని జీవితాంతం కాపాడేది డాక్టర్ లే అన్నారు,ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ మాకం మహేష్, కోశాధికారి లయన్ నామ దామోదర్, పాస్ట్ మిత్ర అధ్యక్షులు లయన్ అంకం చంద్రమౌళి, సంధ్య రెడ్డి, ఎల్లయ్య, వనం యాదయ్య, బ్రాహ్మచారి, కుంభం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాలుగోన్నారు



# వడ్ల డబ్బులు ఇవ్వాలని రైతుల ఆందోళన

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 1

యాసంగి సీజన్ కు సంబంధించి అమ్మిన వడ్ల డబ్బులను ఇవ్వాలని కోరుతూ జన్నారం మండలంలోని బాదంపల్లి, తదితర గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం వారు జన్నారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయం గేటు వద్ద బైటాయించి ఆందోళన చేశారు. ధాన్యం డబ్బులు తమ బ్యాంకు ఖాతాలలో కాక వేరే వ్యక్తుల ఖాతాలలో పడ్డాయని, ఆ డబ్బులు తమకు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.







# పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా

# డెమొక్రటిక్ రాష్ట్ర శాఖ విస్తరణలో "రసాభస"

జన సముద్రం న్యూస్ హన్మకొండ జూలై 1. హనుమకొండ నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదికలో పిపిఐడి రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్ష మరియు రాష్ట్ర బాడి ఎన్నిక విషయంలో రసభస జరిగింది. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పోతునూరి సత్యనారాయణ గారు రాష్ట్ర కార్యవర్గానికి సమాచారం ఇవ్వకుండానే రాష్ట్ర సభ్యులను తొలగిస్తూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు గతంలో పిపిఐడి జెండాను సైతం చూడని వారికి అధ్యక్ష పదవులు ఇస్తూ పార్టీ కొరకై నిరంతరం పనిచేసిన సభ్యులను అవమానిస్తూ అగౌరవపరిచిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ఎస్ కే సహారే మరియు ఎస్ఎస్ డమ్మీ బాధ్యత రహితంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రాష్ట్ర కమిటీ సభ్యులకు కనీస మర్యాద ఇవ్వకుండా అగౌరవంగా వ్యవహరించిన తీరు పట్ల తీవ్రంగా ఖండిస్తూ వెంటనే వారు మాకు క్షమాపణ తెలిపి నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసిన సభ్యులని వెంటనే రద్దుచేసి తిరిగి నూతన కమిటీ వేయాలని నేషనల్ అధ్యక్షుడు తెలుపుతూ డిమాండ్ చేస్తున్నాం.నూతన కమిటీ ఎన్నిక కొరకై తిరిగి మరొక తేదీని నియమించగలరని మనవి ఈ సందర్భాన్ని ఉద్దేశించి రాష్ట్ర కమిటీ సభ్యుల మైన మేము బైకర్ చేసినాము బైకర్ చేసిన వారిలో మహ్మద్ రఫీ రాష్ట్ర కార్యదర్శి,సంధ్యల వెంకన్న రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గడ్డం రఘు, వేల్పుల మల్లేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ములుగు రమేష్, శోభారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కాటికే రవి, శేఖర్, రాజన్న, లడ్డు, అనిల్ ట్రెజరర్, వై రమేష్ సమావేశంలో పాల్గొని బై కార్డ్ చేసి తీవ్రంగా విమర్శించి ఖండించినారు.

# కరెంటు షాక్ తో పాడి గేదె మృతి



ఎల్కతుర్తి జులై 1 జన సముద్రం న్యూస్ఎర్రబెల్లి రవీందర్ రావు కు చెందిన 90 వేల విలువ గల పాడి గేదె సోమవారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురి అయి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రవీందర్ రావు పొలం పక్కనే విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ కు ఏర్పాటు చేసిన ఎర్త్ ఫెయిల్ అయింది.దీన్ని ఏర్పాటు చేయడం లో ట్రాన్స్ కో సిబ్బంది నిర్లక్ష్యం వహించారు.సిబ్బంది కి ట్రాన్స్ ఫార్మర్ వద్ద షాక్ వస్తున్న విషయం తెలిసినా నిర్లక్ష్యం చేయడంతో నిన్న శ్రీనివాసరావు అనే రైతు కు షాక్ వచ్చింది.ఈ విషయం ట్రాన్స్ కో సిబ్బంది కి తెలిపిన ఏర్పాటు చేయడం లో నిర్లక్ష్యం చేయడం తో ఈ రోజు పాలిచ్చే పాడి గేదె ప్రమాదవశాత్తు షాక్ తగిలి మృతి చెందింది. విషయం ట్రాన్స్ కో అధికారులకు రైతులు తెలిపారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

జన సముద్రం న్యూస్,కోహెడ జూలై 1: (కోహెడ ప్రసాద్ రావు) లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ డే సందర్భంగా పలువురు డాక్టర్లను సన్మానించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ నిమ్రా, ఆయుష్ విభాగం వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమారి లను శాలువా కప్పి సన్మానించడం జరిగింది. అలాగే స్థానిక అశ్విని క్లినిక్ లో ప్రైవేట్ వైద్యులు డాక్టర్ మహాకళ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ బద్దం తిరుపతి రెడ్డి లను శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యుల సేవలను క్లబ్ సభ్యులు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ, వైద్య వృత్తిలో రాణిస్తున్న వారిని సన్మానించడం జరుగుతుందని అన్నారు. వైద్య నారాయణో హరి అన్నట్లుగా వైద్యులు పునర్జీవం పోసే దేవతలని లయన్స్ 320జి జిల్లా క్యాబినెట్ సభ్యులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం ద్వారా డాక్టర్ల సేవలను కొనియాడినట్లు అవుతుందని, ప్రజలకు చక్కటి ఆరోగ్యాన్ని అందించే డాక్టర్ల వృత్తి పవిత్రమైనదని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు గంగం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సభ్యులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు, సీనియర్ సభ్యులు డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, పేర్యాల సుధాకర్ రావు, నీల రవీందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ కార్యదర్శి కందారపు ప్రసాద్ ల్యాబ్, కోశాధికారి బండ జగన్ లు, పీహెచ్సీ సూపర్ వైజర్ సమ్మిరెడ్డి, ఏ. ఎన్. ఎం. లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# కోతులనడుమలో యూత్ క్లబ్ సమావేశం

ఎల్కతుర్తి జులై 1 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు భాష బత్తిని రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఈ మధ్యకాలంలో యూత్ క్లబ్ ముగ్గురుసభ్యులు చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు సభ్యులందరూ మౌనం పాటించినారు . ప్రమాదవశాత్తు చనిపోయిన తడుగుల సమ్మయ్య కు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గ్రూప్ ఇన్సూరెన్స్ లో ఒక లక్ష రూపాయలు చెక్కు రూపంగా సమ్మయ్య భార్య అయిన తడుగుల కొమరమ్మకు సభ్యులందరి సమక్షంలో ఇవ్వడం జరిగినది. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో సింగిల్ విండోస్ చైర్మన్ కేడీసీసిబి డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్ బి దేవేందర్ రావు బి బాబురావు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు బి రవీందర్ రావు ప్రధాన కార్యదర్శి టి బిక్షపతి మరియు కార్యవర్గ సభ్యులు



# డాక్టర్స్ ను సన్మానించిన దేవరకొండ లయన్స్ క్లబ్

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం

### దేవరకొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

### పలువురు వైద్యులకు సన్మానించిన లయన్స్ క్లబ్ దేవరకొండ

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై. :1డాక్టర్స్ డే ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ ను దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వస్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలో డాక్టర్స్ ను సన్మానించారు . ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్ తో పాటు వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి వైద్యులు దేవునితో సమానమని అన్నారు ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలను నిలబెట్టే వైద్యులను ఎన్నటికీ మర్చిపోవద్దు అని అన్నారు. వైద్యవృత్తి చాలా గొప్పదని అందుకే వైద్యులకు చేతులెత్తి మొక్కుతారని ఆయన తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం ఇదే తరహాలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ వైద్యలను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి చిలుకూరి నిరంజన్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య ,లయన్స్ చీదేళ్ళ వెంకటేశ్వర్లు , పగిడిమర్రి శ్రీనివాస్,నీల బుచ్చయ్య, లకుమారపు మల్లయ్య, వనం శ్రీనివాస్,నారాయణరెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ శంకర్ నాయక్ కు సన్మానం

### -జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :1 దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన లక్ష్మీ విజయ హాస్పిటల్ డాక్టర్ శంకర్ నాయక్ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపినారు. వైద్య వృత్తి అనేది మానవ జీవనశైలికి ఎంతో ప్రాముఖ్యమైనది డాక్టర్ అంటే దైవంతో సమానం మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తూ తక్కువ ఫీజు తో మంచి వైద్యం అందిస్తున్న అందుకు డాక్టర్ శంకర్ ధర్మపత్ని డాక్టర్ విజయకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరికీ మంచి వైద్యం అందిస్తూ అన్ని వర్గాల ప్రజలు మెప్పు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి,ముసిని సత్యం, చిత్రం ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థను కాపాడుకుందాం

తెలంగాణ రాష్ట్రానికి జన్నారం మండల విలేకరి, జనసముద్రం న్యూస్, జూలై 1 వెన్నుముకగా ఉన్న సింగరేణి సంస్థను కాపాడుకుందామని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికారపు అశోక్ సూచించారు. సోమవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వాలు ప్రైవేట్ పరం చేయడంతో ప్రజలకు నష్టం వాటిల్లుతోందన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి సహాయం

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 1 జగిత్యాల జిల్లా మంగేలా గ్రామానికి చెందిన గంగాధర్ కుటుంబానికి ఆదర్శ సమితి కళాకారులు ఆర్థిక సహాయాన్ని అందించారు. గంగాధర్ కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో మనోవేదనతో గంగాధర్ తండ్రి శంకర్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదర్శ సమితి కళాకారులు సోమవారం సాయంత్రం మంగేలా గ్రామానికి వెళ్లి గంగాధర్ ను కలిసి రూ.13,200 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సమితి కళాకారులు లింగంపల్లి రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

దామరచర్ల మండలం.జులై 1.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని తాళ్ళవీరప్పగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ రాయికింది సైదులు వారి తల్లి అయిన రాయికింది లింగమ్మ(వయస్సు 82 సంవత్సరాలు)వృద్ధాప్యం చే తుది శ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి. యూసుఫ్,ఎంపీటీసీ లు బాల సత్యనారాయణ,సోము సైది రెడ్డి,కొనకంచి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ లు బాల శ్రీనివాస్ నాయుడు,కొనకంచి నర్సయ్య,పడిగేపాటి రాంరెడ్డి,బుల్లెట్ ఆనంద్,లాల్ అహ్మద్, లావూరి శ్రీను నాయక్,కోటయ్య,తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ'లో తారస్థాయికి అవినీతి కామేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది

### భూమిపట్టాల కోసం విసిగిన రైతులు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయం సర్టిఫికెట్లు మరియు కల్యాణ లక్ష్మి మంజూరు కామేపల్లి, జులై 1:: కామేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. కార్యాలయంలో సిబ్బంది చెప్పిందే రేటు, చేసిందే పని అన్నట్లుగా పరిస్థితి తయారైంది. దీంతో రైతులు మండల రెవెన్యూ కార్యాలయంలో పేరుకొని పోయిన అవినీతి అక్రమాలపై విసుగెత్తి పోతున్నారు. ప్రతి పనికీ రూ.వేలల్లో వసూలు చేస్తూండటంతో పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోయింది. ఒక పక్క రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేయాలని సాక్షాత్తూ ముఖ్యమంత్రి సంస్కరణలు చేపడుతూ ధరణి పోర్టల్ లోటీఎం-33 దరఖాస్తులును త్వరగా పరిష్కారానికి కలెక్టర్లు ఆర్డీవోలు త్వరగా పూర్తి చేయండి అని చెప్పిన ఆర్ఐ మరియు తాసిల్దార్ లాగిన్లు అందుబాటులోకి వచ్చిన అప్లికేషన్లు అమలు చేయకుండా దరఖాస్తులు దగ్గర పెట్టుకొని లబ్ధిదారులను. మరలా మరలా ఆఫీస్ కు రమ్మని తిప్పుతున్నారు. దీనికి రెవెన్యూ సిబ్బంది అక్రమాలకు తెర తీసారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ధరణిలో లొసుగులను కూడా కొందరు సిబ్బంది తమ చేతి వాటినికి వినియోగించుకుంటున్నారనే విమర్శలున్నాయి. అవినీతి పరాకాష్టకు చేరటంతో మండలలోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఆర్ ఐ మరియు తాసిల్దారు రూ.లక్ష లో తీసుకుంటూన్నారు. అని మండలంలోనీ రైతులు ఆందోళన చెందుతున్నారు . అంతేకాక ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యంగా నిర్వహిస్తున్న కళ్యాణ లక్ష్మి నీ ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు వర్తింప చేస్తున్నారు. అని ఆరోపణలు ఉన్నాయి మరియు ఉద్యోగస్తుల పిల్లలకు ఆదాయం సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని ఆరోపణలు ప్రజలు ఆరోపిస్తున్నరు. అయినా పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం తగూ విచారణ చర్యలు చేపట్టాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అడుగడునా అవినీతే..కామేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతికి అంతే లేకుండా పోయింది. ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్లు అయిదు నిమిషాల్లో చేయాల్సి ఉండగా రిజిస్ట్రేషన్ సమయంలో రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. పాస్‌పుస్తకాలు ఇచ్చే సమయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది. మండలంలో రైతులు బోర్లు వేసుకుంటున్నా రూ.వేలల్లో అవినీతికి




పాల్పడుతున్నారని కొందరు బహిరంగంగానే చెపుతున్నారు. ఇటుక బట్టీల వ్యాపారులు, ఇసుక, మట్టి వ్యాపారులనుంచి కొందరు సిబ్బంది రూ.వేలల్లో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. రైతులు పాత పహణీలు అవసరమైతే రూ.వేలల్లో ఎకరాకు ఇంత రేటు నిర్ణయించి మరీ వసూలు చేస్తున్నారని చెపుతున్నారు. ఆదాయ ధృవపత్రాలకు కూడా ఇక్కడ ఒక రేటు ఉందంటే పరిస్థితి ఎంత దిగజారిందో స్పష్టం అవుతోంది. ఇక్కడ ఒక అధికారి పూర్తిగా గ్రామాల్లో తిరుగుతూ రైతులను, ఇసుక, మట్టి తోలే వారిని బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారని చెపుతున్నారు. ?ధరణిలో లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి అక్రమాలు కొత్తేమీ కాదు. గతంలో ఇక్కడ పని చేసి వెళ్లిన ఒక తహసీల్దార్‌ను మరియు ఆర్ఐ ను ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం విదితమే. గతంలో ఈ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై ఏసీబీ, విజిలెన్స్ విచారణలు కూడా జరిగాయి. ఈ కార్యాలయంలో అవినీతికి మాత్రం అడ్డుకట్ట పడలేదు. అని మండల ప్రజల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై కామేపల్లి ఆర్ ఐ ని, వివరణ కోరగా మేము విచారణ చేసి తెలుసుకుంటామని తెలియజేశారు

## నవధాన్యాల పచ్చిరొట్ట ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి, గుమ్లాపూర్ గ్రామాల రైతు క్షేత్రాల్లో సోమవారం డబ్ల్యూ డబ్ల్యు ఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆద్వర్యంలో నవ ధాన్యాల ద్వార పచ్చిరొట్ట ఎరువుల తయారు విధానం, భూసారపెంపుదల, మిత్ర పురుగులను, నేలా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో రైతులకు వివరించారు..(డబ్ల్యూ డబ్ల్యు ఎఫ్) వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనే స్విస్ ఆధారిత అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ ఆద్వర్యంలో.. నవక్రాంతి రైతు ఉత్పత్తి విధానంపై టెక్నికల్ అధికారి మాధవి మాట్లాడుతూ.. బెటర్ కాటన్ ఇనిషియేటివ్ కార్యక్రమం క్రింద పత్తిలో అంతర్ పంటగా నవ దాన్యాల సాగు చేస్తూ నేల సహజ స్వభావాన్ని కాపాడుకోవడం ఎలాగో రైతులకు అర్థమయ్యే విధంగా తెలియ జేశారు. వేసవిలో రైతులుపెసర, శనగ, పిల్లిపేసర, జిలుగా, బొబ్బర, మినుములు, మొక్కజొన్న, గోధుమ, రాగులు, సజ్జలు ఇలా పచ్చిరొట్ట నవధాన్యాలను దుక్కిలో చల్లుకొని, రెండు మూడు నీటి తడులను ఇచ్చి...45రోజుల వయస్సులో పూత దశలో పంటను భూమిలో కలియదున్నాలి.తద్ ద్వారా అది భూమిలో కుల్లిపోయి కంపోస్టు ఎరువు లాగ తయారు అయి కర్బనం పెరిగి అంతర్ పంటమొక్కలకు పోషకాలను అందిస్తుందనీ అన్నారు ఇలాంటి సాగు విధానాలతో..ముఖ్యంగా జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చునీ,మిత్రపురుగుల సంరక్షణ, భూసార



పెంపు మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి యు మేనేజర్ నిఖిత, ఫీల్డ్ ఆఫీసర్ చంద్రలీల, సాయి కుమార్, రాజ శేఖర్, రైతులు విలాసాగరం అంజయ్య, పొరండ్ల బద్దేనే పెల్లి రాజు, లచయ్య, కొమ్ము వెంకటి, ఇంద్రవ్వ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీ, పాఠ్యపుస్తకాల అమ్మకంపై చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ గారికి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ..

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూలై 1: ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీ, పాఠ్యపుస్తకాల అమ్మకంపై చర్యలు తీసుకోవాలని పిడి ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అన్నారు? లిప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ విపరీతంగా పెరిగిపోయి విద్యార్థులు తల్లిదండ్రులకు మోయేరాని భారంగా మారింది అని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కాకపోవటం మూలంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు విపరీతంగా పెంచి దోపిడీకి పాల్పడుతున్నాయి. ప్రైవేట్, కార్పొరేటర్ పాఠశాలలో ఫీజులు నియంత్రణ చట్టం అమలు చేయాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్మకాలు జరపవద్దని అధికారులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టి విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు అనేక రకాల వ్యాపారం కొనసాగిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఫీజుల దోపిడీ, పాఠ్య పుస్తకాల అమ్మకాలపై



వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు మెస్ చార్జీలు పెంచాలి, ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ కళాశాల మౌలిక వసతులు కల్పించాలి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ములకాల మారుతి లోకిని రమేష్ మరియు స్వప్న తదితరులుపాలుగోన్నారు

## న్యాయం గెలిచింది..నాపై కోపం ఉంటే తీర్చుకోండి.పేద ప్రజల మీద కాదు

### ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతకైనా ప్రభుత్వంతో పోరాడుతా ..

### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కును పంపిణీ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జన సముద్రం న్యూస్ కమలాపూర్ జూలై 1:న్యాయం గెలిచింది నాపై కోపం ఉంటే తీర్చుకోండి. పేద ప్రజల మీద కాదు అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 80 మంది లబ్ధిదారులకు 80 లక్షల విలువగల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కౌశిక్ రెడ్డి సమావేశంలో మాట్లాడారు.ఈరోజు పెద్ద పోరాటంతో హుజురాబాద్ నియోజవర్గ పరిధిలోని కమలాపూర్ లో 80 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశాను.నియోజకవర్గానికి ప్రజలచే ఎన్నికైన శాసనసభ్యులు ఫైనల్ అని కోర్టులు తెలిపింది.నా మీద కోపం వుంటే నా మీదనే కానీ నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెట్టివద్దు అని నేను ఎంతటి దూరం అయిన వెళ్త... పోరాడుతాను అన్నారు.ఈ చెక్కులో కెసిఆర్ పెట్టిన లక్ష నూట పదహారు రూపాయలు ఇచ్చాను.కానీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన తులం బంగారం ఇవ్వలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుంది.మరోసారి చెక్కుల పంపిణీ సమయంలోనైనా తులం బంగారం లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుకుంటున్న తులం బంగారం కచ్చితంగా లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రం అంతా ఒక రకంగా ఉంటే మా నియోజకవర్గం మరోలా ఉంది. హుజురాబాద్ జమ్మికుంట, వీణవంక ఇల్లందకుంట మండలాలలో దాదాపు 400చెక్కుల లాప్స్ అయ్యాయి.



మా ప్రభుత్వ హాయంలో ఇంటి ఇంటికి వెళ్లి చెక్కులు ఇచ్చాను. నేను అదేవిధంగా ఈ రోజు కూడా పంచుతాను అంటే... వద్దు అని అడ్డు పడ్డారు. ఒక చోటనే లబ్ధిదారులను పిలిచి ఇవ్వాలని అన్నారు అలాగే లబ్ధిదారులను ఇవ్వడం జరిగింది. నేను ఆరోజు మా ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా వుండి అప్పటి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను రమ్మని అధికారులు సమాచారం ఇచ్చారు. కానీ ఆయన రాలేదు.తాను రాకుంటే ఏం చేయాలి. నేనే వద్దన్నానని చెప్పడం సిగ్గుచేటు. అనవసర రాజకీయం చేశారు. చేస్తున్నారు అని గుర్తు చేస్తున్నఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతకైనా ప్రభుత్వంతో పోరాడుతా కరాకండిగా చెప్పారు.ఇచ్చే నిధులు ఇవ్వాల్సిందే ఇక్కడ వుంది కౌశిక్ రెడ్డి బిడ్డ ఎంత దూరం ఐనా ఎక్కడికైనా పోరాడడానికి సిద్ధం అని అన్నారు. జీవో 81, 85 ప్రకారం కెసిఆర్ వి ఆర్ ఎ లకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.18 మందికి ఇంకా పెండీగ్ లో వున్న వి ఆర్ ఎ లకు జీవ ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రత్యక్ష దైవాలు

### యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-కొవిడ్ సమయంలో వైద్యులు అందించిన సేవలు అభినందనీయమని,అందుకే వైద్యులను ప్రత్యక్ష దైవాలుగా అభివర్ణిస్తారని ఆర్యవైశ్య సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మల్లగారిశ్రీనివాస్ అన్నారు.జాతీయ వైద్య దినోత్సవ సందర్భంగా డాక్టర్ రమేష్,రవీందర్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్రమైన వృత్తిలో ఉంటూ విశేష సేవలందిస్తున్న వైద్యులకు సమాజంలో గౌరవం,గుర్తింపు లభిస్తుంది.భయంకరమైన వ్యాధులు వచ్చిన వారి వద్దకు వెళ్లేందుకు కుటుంబ సభ్యులే భయపడుతుంటారు.అలాంటి రోగుల వద్దకు వెళ్లి ట్రీట్‌మెంట్ చేసేది కేవలం వైద్యులు మాత్రమే.ఉద్యోగులు,ఉపాధ్యాయులకు,చివరికి కూలీలకు కూడా సెలవు లుంటా యేమోకానీ డాక్టర్లకు మాత్రం తీరికే ఉండదు.పిల్లాపాలతో గడిపేందుకు,కుటుంబ సభ్యులకు సమయం వెచ్చించేందుకు అవకాశాలు తక్కువే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ గౌడ్,బొర్ర లింగారెడ్డి,పంజాల లాలయ్య గౌడ్,రాళ్లబండి వెంకటేష్





గౌడ్,నెల్లుట్ల సుధాకర్,దేవరకొండ శ్రీను,ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

చౌటుప్పల్ మండలం జూలై 1(జనసముద్రం న్యూస్)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు 90వ జన్మదిన వేడుకలో హైదరాబాదులోనే స్వగృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మండలానికి చెందిన నాయకులు జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. నాదెండ్ల భాస్కర్ రావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల వాసుదేవ్, పగుడాల అంజయ్య పొట్ట జంగయ్య గౌడ్, కందగట్ల రామకృష్ణ, మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..

దామరచర్ల మండలం.జులై 1.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని దిలావర్ పూర్ గ్రామంలో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలతో భక్తులతో సరదాగా ముచ్చటించారు,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## నేషనల్ డాక్టర్స్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్

(జనసముద్రం న్యూస్) జూలై 1చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా మున్సిపల్ పాలకవర్గంలోని ఉన్నటువంటి డాక్టర్స్ నిమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శాలువలు కప్పి సన్మానించారు.దేవుడు తర్వాత అంతటి దైవ సమానులు,మహానుభావులు డాక్టర్స్ అని చైర్మన్ అన్నారు. దేశానికి రారాజు అయిన, ఎంత ధనం సంపాదించిన ఆరోగ్యం విషమించి ప్రాణాపాయ స్థితిలో ఉంటే బ్రతికించాల్సింది డాక్టర్లు అప్పుడు వాళ్ళ దగ్గరకి వెళ్లాల్సింది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏన్ వెంకటేశ్వర్ నాయక్, ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ డాక్టర్లు అలివేలు, కాటమరాజు, రాజగోపాల్, ఉమామహేశ్వరి, శ్వేత ప్రియాంక, మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## అర్బన్ కాలనీ ఒకటవ వార్డ్ లో రేషన్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ ఒకటవ వార్డ్ లో రేషన్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఒకటవ వార్డ్ అర్బన్ కాలనీ ప్రారంభంలో వున్న రేషన్ కు వార్డ్ చివర వివేర హెటల్ వెనుక ఉన్నటువంటి ప్రజలకు రేషన్ బియ్యం తెచ్చుకోవడానికి ఇబ్బంది జరుగుతుందని వారు వచ్చే మార్గం చెట్ల పొదలు,కాలిస్తలం వుండడం , సుమారు కిలోమీటరు దూరం వుండటం బియ్యం తీసుకొని వస్తందుకు ఆటో సౌకర్యము లేక వృద్ధులు,60శాతం కుటుంబాలకు ఇబ్బంది కలుగుతుందని బియ్యం తెచ్చుకోవడానికి ఒక రోజు పనిమనుకోవలసి వాటున్నదని కావున రేషన్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణకమిటీ సభ్యులు బందేల ఎల్లయ్య, వల్దాసు అంజయ్య,రియాజ్,తరుణ్,విక్రమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీల హక్కుల సాధనకై గిరిజన ఐక్య సంఘాల ధర్నా విజయవంతం

### బోడ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 1 హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో గల గిరిజన సంక్షేమ భవన్ కార్యాలయం ఎదుట లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐక్య గిరిజన సంఘాల మద్దతుతో ఎస్టీల హక్కుల సాధనకై చేపట్టిన ధర్నా కార్యక్రమం వందల మందితో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడిత్య దాస్ రామ్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు సంబంధించిన 5వ షెడ్యూల్ ను వెంటనే అమలు చేయాలని అదే విధంగా ట్రైబల్ అడ్వైజర్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని అదేవిధంగా గిరిజనులు వ్యవసాయం చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి ఎస్టీలకు దామాషా ప్రకారం 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్య ఉద్యోగం రాజకీయం సామాజికం ఆర్థికం అన్ని రంగాలలో 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అదేవిధంగా ఈ 10 శాతం రిజర్వేషన్ రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంలో ఉండే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ద్వారా బిజెపి పార్టీపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ



గిరిజన తండాలను కోయ గుడాల గ్రామపంచాయతీ లను రెవెన్యూ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, గిరిజన సంఘం నాయకులు ధర్మా నాయక్, సేవాలాల్ సేన రాంబాబు నాయక్, హతిరం నాయక్ గొండ్వాన పరిషత్ నాయకులు బుచ్చయ్య దొర తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- ఆహారం, వసతుల కల్పనలో రాజీ ఉండొద్దు.
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత అందరిది.

జన సముద్రం న్యూస్ ,పినపాక, జులై 1. పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి కస్తూర్బా , బాలికల ఆశ్రమ పాఠశాలలను పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు ,గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ విద్య వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, వసతుల ఏర్పాట్లలో రాజీ పడేది లేదని అన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనం పెట్టాలని హెచ్ ఎం ని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని భోజనశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించి, గదుల్లో ప్యాన్ లు, లైట్ లు పనిచేయకపోవడంతో వెంటనే రిపేర్ చేయించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ :పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహారాన్ని పరిశీలించి ఎంతమంది విద్యార్థులకు భోజనం తయారు చేశారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనం పెట్టాలని హెచ్ ఎం ని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని భోజనశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించి, గదుల్లో ప్యాన్ లు, లైట్ లు పనిచేయకపోవడంతో వెంటనే రిపేర్ చేయించాలని అధికారులు సూచించిన అనంతరం



మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ను ఇస్తోందని, పేదరికం కారణంగా ఎవరూ విద్య కు దూరం కాకూడదని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.పాఠశాలలు, హాస్టల్ ప్రాంగణాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం పాఠశాలల అవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడేందుకు తగు చర్యలు తీసు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డీ సీ డీ ఓ అన్నమణి, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీఓ కే. వేంకటేశ్వరరావు, ఎం ఈ ఓ వీరాస్వామి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ విజయ్ కృష్ణ, కస్తూర్బా పాఠశాల యస్ ఓ స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో, ప్రజా అవగాహనతో డయేరియా నియంత్రణకు సామాజిక బాధ్యత వహించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జులై 1ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఏలూరు నియోజకవర్గం పరిధిలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఏలూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏలూరు 15వ డివిజన్ ఆముదాల అప్పలస్వామి కాలనీలో డయేరియా వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద నుండి ఈ ర్యాలీ చేపట్టారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ జూలై 1 నుంచి ఆగస్ట్ 31వరకు దాదాపు రెండు నెలల పాటూ ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు స్టాప్ డయేరియా పేరుతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే డయేరియా బారిన పడకుండా ఎవరికి వారు కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వ్యాధి రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో డయేరియా, అతిసార వంటివి ప్రబలకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటినన్నింటినీ తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని బడేటి చంటి భరోసా ఇచ్చారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను




ఆదేశించారు. ఈ విషయంలో ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ర్యాలీ పలు ప్రాంతాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, ఎంహెచ్వో డాక్టర్ మాలతీ, మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం, కో ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఎమ్మార్డీ బలరాం, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీవోలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలై, 1వ తేదీ నుండి ఆగస్టు, 31 వరకు స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమం

### స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జులై.1. డయేరియా పై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలి ... స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలి.. ఏలూరు, జూలై, 1: పల్లెల్లో,పట్టణాలల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా అమలు జరిగేలాగా, స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం గోదావరి సమావేశ మందిరం ప్రాంగణం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఓ.ఆర్.ఎస్ జింక్ కార్నర్ స్టాల్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్నా యస్.డి.సి కార్యక్రమాల వివరాలను డీపీఓ టి.శ్రీనివాస విశ్వనాథ్, జిల్లా వైద్యశాఖ అధికారి ఎస్. శర్మిష్టని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన పారిశుద్యం చేపట్టి స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మరి ముఖ్యంగా డ్రైనేజిలో ఉన్న చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని మరి ముఖ్యంగా త్రాగునీరు కలుషితం కాకుండా రోజువారీ త్రాగునీటి పరీక్షలు నిర్వహించాలని, కాచి చల్లార్చిన త్రాగునీరును ప్రజలు సేవించేలాగా అవగాహన కల్పించాలని మరి ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల్లోను, పాఠశాలల్లోను పారిశుధ్యం మెరుగ్గా వుండాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో



సంబంధిత వైద్యులు, సిబ్బంది అందుబాటులో వుండి డయేరియా కేసులను త్వరితగతిన స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అదే విధంగా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఓ.ఆర్.ఎస్ జింక్ కార్నర్ స్టాల్ వద్ద ఉన్న అంగన్వాడీ చిన్నారులతో కలెక్టర్ మచ్చటించారు. అనంతరం కలెక్టర్ మహిళలకు ఓ.ఆర్.ఎస్ పాకెట్స్, జింక్ పాకెట్స్ ను పంపిణి చేశారుకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, డిఆర్ఓ డి.పుష్పమణి, డి యం హెచ్ వో దా.ఏస్.శర్మిష్ట,డి పి వో టి.శ్రీనివాస్ విశ్వనాథ్ ,ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెదవేగి మండలం జానంపేట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు పెన్షన్ పంపిణీ చేశారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 1 ఈరోజు పండగ వాతావరణం లో పెదవేగి మండలం జానంపేట శివారు ప్రకాష్ నగర్ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్ల కొండలరావు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర నాగమల్లేశ్వరరావు స్థానిక నాయకులు గుంజే శ్రీను పిట్ల రామస్వామి జానంపేట పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అన్నా క్యాంటీన్ కు అపూర్వ స్పందన

జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడు జిల్లా, మాచర్ల.మాచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం సమీపంలోని అన్నా క్యాంటీన్ ఇటీవల తిరిగి ప్రారంభించటం జరిగింది. ప్రారంభం అయిన నాటి నుంచి మంచి స్పందన లభించింది. గడచిన ఐదు సంవత్సరాలుగా అన్నా క్యాంటీన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు పడ్డామని పలువురు కార్మికులు తమ మనోగతాన్ని వెల్లడించారు. అన్నా క్యాంటీన్ నిర్వహణకు సహకరిస్తున్న ఆర్యవైశ్య సంఘ తిరిగి ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పేద వారికి సామాజిక భద్రత కోసం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు

**జూలై 01 నుండి న రూ.4,000/- పెన్షన్ . . . ఏప్రిల్ మే జూన్ అరియర్స్ తో రూ.7,000/- అందజేత...**

**గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది తో లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ ల పంపిణీ...**

**జిల్లాలో 2,68,353 మందికి రూ.182.73 కోట్లు పెన్షన్ పంపిణీ...**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**పెన్షన్ ల పెంపు పై ముఖ్యమంత్రి తొలి సంతకం . .**

**ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లతో ప్రతి పేద వారి ఇంట్లో పండుగ వాతావరణం...**

**పేదరిక నిర్మూలన ప్రభుత్వం ప్రధాన అజెండా . . పేద వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం...**

**ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణ (చంటి)**



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జులై.1 ఏలూరు, జిల్లాలో 2,68,353 మందికి రూ.182.73 కోట్లు పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు. సోమవారం ఏలూరు గన్ బజార్ లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణ (చంటి )తో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవ్వా,తాతలకు జూలై నెల పెన్షన్ రూ.4,000/- ను ఏప్రిల్, మే, జూన్ అరియర్స్ రూ.3,000/- తో కలిపి మొత్తం రూ.7,000/- ను కలెక్టర్, ఎం ఎల్ ఏ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు పేద వారికి సామాజిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ల పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎన్.టి.ఆర్ భరోసా ద్వారా జూలై 01 నుండి పెంచిన పెన్షన్ ల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే మొదటి రోజే పూర్తి స్థాయిలో పెన్షన్ ల పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చేసిందన్నారు. జిల్లాలో వివిధ క్యాటగిరీల క్రింద 2,68,353 మందికి రూ.182.73 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ ల విధానంలో శ్రద్ధ చూపడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు వారి సామాజిక అవసరాలు, మందుల కొనుగోలు వంటి వాటికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధ కృష్ణ (చంటి)మాట్లాడుతూ ఎన్నికల హామీ అమలులో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రత పెంపు పై సంతకం చేశారని, ఈ సంతకంతో ప్రతి పేద వారి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పెంచిన పెన్షన్ లను పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఇది ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1న ఉదయం 6గం.ల నుండి ప్రారంభమైన పెన్షన్ల పంపిణీ సాయంత్రంలోపు లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి హామీ మేరకు అవ్వాతాతలకు ఇది వరకు అందిస్తున్న రూ.3,000/-లు ఉన్న పెన్షన్ ఒకేసారి రూ.4,000కు, వికలాంగుల పెన్షన్ ను రూ.6,000/- కు, పూర్తి స్థాయి అంగవైకల్యం ఉన్న వారికి రూ. 10,000/-, దీర్ఘకాళిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.15,000/-లు ఇలా క్యాటగిరీల వారీగా పెంచిన పెన్షన్ ను అందించడం జరిగిందన్నారు. పేదరిక నిర్మూలన ప్రభుత్వం ప్రధాన అజెండా అని, పేదవారికి వెన్నుదన్నుగా వారి కష్టాలను తీర్చడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. ముఖ్యమంత్రి పేద వారి తోడుగా, అంకితభావంతో పని చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి పూర్తి సహకారం అందిస్తున్న జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు మరియు అధికార యంత్రాంగానికి తన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డి అర్ డి ఎ పిడి డా. ఆర్.విజయారాజు,స్థానిక టిడిపి, జనసేన నాయకులు మధ్యాహ్నపు బలరామ్ ,రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలో అంబరాన్నంటిన ఫించన్లు పంపిణీ సంబరాలు



జనసముద్రం.న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూలై 1పెదపాడు మండలం కొత్తూరులో గ్రామీణ పండుగను తలపించిన ఎన్టీయార్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం - హామీల అమలుతో లబ్ధిదారుల మొహాల్లో వెల్లివిరిసిన ఆనందాలుముఖ్యతిధులుగా పాల్గొని స్వయంగా ఫించన్లు పంపిణీ చేసిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సేల్వి ఐఏఎస్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్భారీ గజమాలలు, మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికిన పెదపాడు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులుజిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్జిల్లా కలెక్టర్ ను సైతం ముగ్ధురాలిని చేసిన కొత్తూరు గ్రామ ప్రజల అభిమానంఇచ్చిన మాట ప్రకారం పెంచిన 3నెలల ఫించన్ డబ్బుతో కలిపి 7000/- రూపాయలతో పాటు పెంచిన ఇతర ఫించన్లు కూడా అధికారం చేపట్టిన మొదటి నెలలోనే అమలు చేయటం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అర్హులైన పేదలకు చెందాల్సిన డబ్బును పక్క దారి పట్టిస్తూ, సామాజిక ఫించన్లు విషయంలో గతంలో జరిగిన అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ కార్యక్రమంలో జన సేన ఇంచార్జీ ఘంటసాల వెంకట లక్ష్మి, జన సేన నాయకులు కొటారు ఆదిశేషు, బిజెపి అధ్యక్షులు కడగంచి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, మాజీ ఎంపిపి మోరు శ్రావణి దశరథ్, మాజీ జడ్పీటీసీ గారపాటి రామ, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాం ప్రసాద్, తాతా సత్యనారాయణ, పెదవేగి దెందులూరు, ఏలూరు రూరల్ మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, మాగంటి నారాయణ ప్రసాద్, నంబూరి నాగరాజు సహా పార్టీ నాయకులు గుత్తా అనిల్, కొత్తూరు చినబాబు, కాశీ విశ్వనాథము, ఎంపిటిసి పల్లపోతు శ్రీనివాస రావు, విజయరాజు, ఎంపిడిఓ తేజ రతన్, తహశీల్దార్ భావనారాయణ సహా పలువురు టిడిపి బిజెపి జన సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు










(జనసముద్రం న్యూస్ గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై1 :ద్వారకా తిరుమలమండలగ్రామ ప్రజలు గోపాలపురంనియోజకవర్గం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శ్రేణులు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజుకు ద్వారకాతిరుమలలో ఘన స్వాగతం పలికారు . ఎమ్మెల్యే వెంకటరాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంపెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మద్దిపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా పెన్షన్ కార్యక్రమాన్ని సక్రమంగా అందించిన ఘనత ఒక తెలుగుదేశంపార్టీకే చెందిందని, గ్రామంలో రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేనివిధంగా పెన్షన్ల పంపిణీ ఆంధ్ర రాష్ట్రంలో జరగడం చాలా ఆనందదాయకమని మద్దిపాటి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని కులాల వారికి వృద్ధులు వికలాంగులు వితంతువులకు ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని మద్దిపాటి వెంకట రాజు అన్నారు. అనంతరం మద్దిపాటి వెంకటరాజు వృద్ధులకు 7000 రూ. వికలాంగులకు 6000 రూ.లను మద్దిపాటి అందించారు. గోపాలపురం నియోజవర్గం పలుచోట్ల పెన్షన్ కార్యక్రమంలో పాల్గొంటూ జనసేన పార్టీ తన సహచర నేత ఇంచార్జ్ సువర్ణ రాజు పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, బిజెపి నియోజవర్గ నాయకులు మైలు వాసు, ద్వారక తిరుమల మండల జనసేన నాయకులు దాకారపు నరసింహమూర్తి, టిడిపి మండల నాయకులు లంకా.సత్తిపండు, ద్వారకాతిరుమల నాయకులు మొగతడకల శ్రీనివాసరావు, ఓం ప్రకాష్ చౌదరి, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, గుండుగొలనుకుంట కండిగలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు, ద్వారకాతిరుమల గ్రామ జనసేన. తరగళ్ళ శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ కోట అంజనీ , గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## హాస్పిటల్ కి వెళ్ళి ఫించను పంపిణీ!

## ఆనందం వ్యక్తం చేసిన పేషెంట్ పలువురు అభినందన

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధిజూలై1 భీమడోలు మండలం గుండుగొలను గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన కొవ్వలి రాజు తీవ్ర అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. కొన్ని రోజులుగా ఏలూరు ఆశ్రం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అయితే గుండుగొలను గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫించన్లు పంపిణీ చేస్తున్న సచివాలయం-1 డిజిటల్ అసిస్టెంట్ అడారి చందు శివ శంకర్ మరియు కూటమి నేతలు ఎలాగైనా పెరిగిన ఫించను కొవ్వలి రాజు కు అందించాలనే ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో ఏలూరు ఆశ్రం హాస్పిటల్ కి వెళ్ళి ఫించను అందించారు. తాను చావు బతుకులు మధ్య చికిత్స పొందుతున్నా, హాస్పిటల్ వద్దకే వచ్చి ఫించను పంపిణీ చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కొవ్వలి రాజు ఎన్డిఎ ప్రభుత్వానికి ధన్యవాదము తెలిపారు. ఒక సంకల్పంతో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ అడారి చందు శివ శంకర్ మానవత్వం చూపటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చందు శివ శంకర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యవజన నాయకుడు చింతా అశోక్ కుమార్, కడిమే వసంత్, జంగం వెంకటస్వామి, గంటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పండుగ వాతావరణం లో మొదలైన

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం.

జనసముద్రంన్యూస్, జులై 1, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. 1/07/ 2024 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో పింఛన్దారులకు, 7000/- రూపాయలు పంచే కార్యక్రమంలో మాచర్ల చెన్నకేశవ నగర్ లో పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చెన్నకేశవ నగర్ కాలనీ వాసులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మరియు జూలకంటి బ్రహ్మారెడ్డి, ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవ నగర కాలనీ టిడిపి నాయకులు, బూత్ ఇన్చార్జి నార్ల రాములు, ఆలేటి దాసు, జగన్నాథం రమేష్, షేక్ సైదులు, షేక్ నజీర్, చందా మాణిక్యరావు, సారమ్మ, ఫాతిమా మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు - ముటుకూరు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండల పరిధిలోని ఉప్పలపాడు నుండి దుర్గి మండలంలోని ముటుకూరు మీదుగా దుర్గి వరకు నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. 17.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్న రహదారి నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే మొదటి ప్రాధాన్యతగా వేగవంతంగా నాణ్యతలో రాజీ పడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రొక్లయినర్ ను నడిపి జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం ,జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 10వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

జనసముద్రంన్యూస్, జూలై1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. సోమవారం మాచర్ల పట్టణంలోని పదో వార్డులో గల 63వ బూత్ పరిధిలో మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మరియు ప్రియతమ నేత మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.



## పోలవరం అట్టహాసంగా ఇంటింటా పెన్షన్ పంపిణీ

ఏలూరు జిల్లా, పోలవరం మండలం జనసముద్రం న్యూస్ (ప్రతినిధి) జులై 1 ఎన్నికలలో ఇచ్చినఉమ్మడి ఉన్ పార్టీల హామీలను నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ పెంపుదల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది పోలవరం మండలం, పోలవరం గ్రామపంచాయతీలోని తెలుగుదేశం జనసేన బిజెపిపార్టీలకు చెందిన నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ 4000వేల రూపాయలు గత మూడు నెలల బ్యాలెన్స్ 3000 రూపాయలు మొత్తం 7000 రూపాయలను, వికలాంగు పెన్షన్ 6000, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు. ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ. కార్యక్రమం ఉమ్మడి కూటమి తెలుగుదేశం నాయకులు,జల్లేపల్లి రాజా, మిరియాల రామాంజనేయులు, జనసేనమండల సంయుక్త కార్యదర్శి కొణతాల సురేష్ బాబు, మండల కార్యదర్శి సిద్ధన రాంబాబు, ఆకుల రాజా, టౌన్ ప్రెసిడెంట్ అని శెట్టి రాదయ్య, గొంతుపండు, సిద్ధన రాంబ్రహ్మాలు, జల్లేపల్లి శ్రీను,పాదం ఫణి, వెంకటేశ్వరరావు, పాదం వెంకట్రావు, అందించడం జరిగింది.

## స్థానిక దొనకొండ మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం



జనసముద్రం న్యూస్-(దొనకొండ ప్రతినిధి)స్థానిక దొనకొండ మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు. దర్శి మున్సిపల్ చైర్పర్సన్ పిచ్చయ్య. దొనకొండ టిడిపి నాయకులు నాగులపాటి శివ కోటేశ్వరరావు. మోడీ వెంకటేశ్వర్లు. వెంకన్న చౌదరి. అనంత రాములు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## స్థానిక దొనకొండ మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం

జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి) స్థానిక దొనకొండ మండలంలోని గంగాదేవి పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఏడుకొండలు. ఎంపీటీసీ ఇరిగిన బోయిన శ్రీనివాసులు. బి. అక్కయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 02,జూలై,2024

# ఈనెల 3న అత్యవసర మహాజన సభ సమావేశం

**-రైతు భరోసాపై రైతులు సలహాలు సూచనలు ఇవ్వాలి..**
**-సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి..**

చిగురుమామిడి(జనసముద్రం న్యూస్):జూలై 1: తెలంగాణ ప్రభుత్వం,జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ఈనెల 3న బుధవారం అత్యవసర మహాజన సభ సమావేశం చిగురుమామిడిలో నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటలకు చిగురుమామిడి రైతు వేదికలోమహజనసభసమావేశంనిర్వహిస్తున్నట్లుచెప్పారు. ఈ సభలో ఎజెండా అంశంగా రైతు భరోసా(రైతు బంధు)పై రైతుల నుండి సలహాలు, సూచనలను స్వీకరించి,సంబంధిత అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులు రైతులు అధిక సంఖ్యలో



పాల్గొని విజయవంతం చేయాలని రమణారెడ్డి కోరారు.

# జమ్మికుంట పి ఎస్ సి ఎస్ ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 జులై
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణము లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పి ఎస్ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట రైతు వేదిక లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో రైతు బందు, రైతు భరోసా తదితర అంశాలపై ప్రధానంగా చర్చించడం జరిగింది.

రైతుల ఆలోచన, విధి విధానాల గురించి, రైతు సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం లో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, జిల్లా అధికారులు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ దీపిక

ఎల్కతుర్తి జులై 1 జనసముద్రం న్యూస్
ఎల్కతుర్తి మండలం జిలుగుల జగన్నాధపూర్ గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా పల్లె ప్రకృతికి అనుసంధానంగా వనవృక్షాలు పెరుగుతాయని గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని వేసవికాలంలో చల్లదనము ఉంటుందని మొక్కలు నాటడం జరిగింది గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ దీపిక గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ కారోబార్ హైమత్ పాషా మంగారావు సంతోష్ గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# వడ్ల డబ్బులు ఇవ్వాలని రైతుల ఆందోళన



జన్నారంమండల విలేఖరి,జనసముద్రం న్యూస్,జూలై 1
యాసంగి సీజన్ కు సంబంధించి అమ్మిన వడ్ల డబ్బులను ఇవ్వాలని కోరుతూ జన్నారం మండలంలోని బాదంపల్లి, తదితర గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం వారు జన్నారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయం గేటు వద్ద బైటాయించి ఆందోళన చేశారు. ధాన్యం డబ్బులు తమ బ్యాంకు ఖాతాలలో కాక వేరే వ్యక్తుల ఖాతాలలో పడ్డాయని, ఆ డబ్బులు తమకు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి సహాయం

జన్నారం మండల విలేఖరి,
జనసముద్రం న్యూస్, జూలై 1
జగిత్యాల జిల్లా మంగేలా గ్రామానికి చెందిన గంగాధర్ కుటుంబానికి ఆదర్శ సమితి కళాకారులు ఆర్థిక సహాయాన్ని అందించారు. గంగాధర్ కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో మనోవేదనతో గంగాధర్ తండ్రి శంకర్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదర్శ సమితి కళాకారులు సోమవారం సాయంత్రం మంగేలా గ్రామానికి వెళ్లి గంగాధర్ ను కలిసి రూ.13,200 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సమితి కళాకారులు లింగంపల్లి రాజలింగం, తదితరులు



పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడం అభినందనీయం ఎంపీపీ ఎలక బిందునరేందర్ రెడ్డి



మునగాల జనసముద్రం న్యూస్, ప్రతినిధి: మునగాల మండలం కేంద్రంలోని గణపవరం రోడ్డులో గల శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ లో శ్రీ సాయి ఐ కేర్ కంటి హాస్పిటల్, డాక్టర్ తండు స్వాతి హాస్పిటల్ ని సోమవారం మునగాల ఎంపీపీ ఎలక బిందునరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి హాస్పిటల్స్ ను ప్రజల దగ్గరకు చేర్చడం అభినందనీయం అన్నారు. పట్టణాలకు వెళ్లి వేల రూపాయల ఖర్చులు పెట్టి వైద్యం చేయించుకుంటున్న తరుణంలో గ్రామీణ పేదలను దృష్టిలో ఉంచుకొని కంటి హాస్పిటల్ ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు..

గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు కె కోటేశ్వరరావు, సిహెచ్ ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు వి జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, కె శ్రీనివాస్, కొమ్మ ఈదరావ్, రషీద్, మెడికల్ రాంబాబు, ఇరుగు ఎల్లయ్య, పిడమర్తి గాంధీ,రాము తదితరులు పాల్గొన్నారు...

# పండితాపురం పశువుల సంత వేలం పాట 3వ సారి వాయిదా

కామేపల్లి జనసముద్రంన్యూస్ జూలై 1:
రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు మూడవ సారి వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లిగ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు సోమవారం నిర్వహించారు. గత రెండుసార్లు నిర్వహించిన వేలంపాట లో కనీస మద్దతు ధర రాలేదని వాయిదా వేశారు. మరలా తిరిగి సోమవారం ముచ్చటగా మూడోసారి వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ముగ్గురు గిరిజనులు భూక్య వీరన్న, వాన శంకర్ బాణోత్



శంకర్, బోడ శ్రీను పాల్గొన్నారు. వేలంపాట ఒక కోటి46 లక్షల పదివేలకు భూక్యా వీరన్న పాడారు. కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాట వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ వేలం పాట ఇప్పటికే రెండుసార్లువాయిదా పడగా ముచ్చటగా మూడోసారి కూడా కనీసం మద్దతు ధర రాలేదు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టి నాగలక్ష్మి, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, మండలాల పంచాయతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు,సొసైటీ చైర్మన్ హనుమంతరావు, కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు అనిల్ , సురేష్, రాజేష్ , రమేష్, శివ కోటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విప్లవోద్యమానికి అంకితమై పనిచేసిన కామ్రేడ్ ఎల్.విశ్వనాధం కు విప్లవ జోహార్లు

జనసముద్రం న్యూస్ జూలై 1
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో విప్లవోద్యమానికి అంకితమై కామ్రేడ్ విశ్వనాథం పనిచేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అన్నారు. బయ్యారంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో గుండెపోటుతోకామ్రేడ్ ఎల్ విశ్వనాథం చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది.

**ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.....**

కామ్రేడ్ ఎల్ విశ్వనాథం సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా విప్లవోద్యమంలో క్రియాశీలకమైన పాత్రపోషించాలని,రొంపేడ్,ఇల్లందు, 21ఏరియాలో సిపిఐ గుండాయిజానికి,అరాచకానికి వ్యతిరేకంగా గుండె ధైర్యంతో పార్టీ తరపున నిలబడ్డాడని, ఒక నిరుపేద దళిత సామాజిక నేపథ్యం నుండి వచ్చి, తన చివరి శ్వాస వరకు పార్టీ రాజకీయాలకు,



సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశాడని, విప్లవ కార్యకర్తగా, నాయకుడిగానే కాకుండా ఒక ప్రజా ప్రతినిధిగా, రొంపేడు ఉప సర్పంచ్ గా నీతిగా, నిస్వార్ధంగా, చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేసిన త్యాగశీలి కామ్రేడ్ ఎల్ విశ్వనాథం అని అన్నారు నాడు ప్రతిఘటన ఉద్యమ నాయకులైన భాస్కరన్న, ఎల్లన్న శిష్యుడుగా కొనసాగాడని, నిత్యనిర్బంధంలో కూడా పార్టీలో గుండె ధైర్యంతో పని చేశాడని, పార్టీ అవసరాల కోసం ఇల్లందు, కొత్తగూడెం వెళ్ళి పార్టీ కోసం పని చేశాడని వారు కొనియాడారు. తను అనారోగ్యంతో ఉన్న ఏనాడు తన కర్తవ్యాన్ని విస్మరించలేదని, తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమానికి అంకితమై చేశాడని, ఆయన మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అని, అతని మరణానికి సంతాపాన్ని,వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ ఊకే పద్మ, సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం,పిడిఎసు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ సీనియర్ నాయకులు బి రెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, జరిపోతుల బుచ్చయ్య, ఏనుగుల మురళి, నడికొండ మహేష్,పొన్నం రమేష్, కస్నబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎ నగర్ ను సందర్శించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**- మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఎ నగర్ కాలనీ లో ఎన్నో ఏండ్లుగా నివసిస్తున్న పేద ,మధ్య తరగతి ప్రజలకు ఇటీవల హెచ్ఎండిఎ అధికారులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో కాలనీ లో పర్యటించి పేద ,మధ్య తరగతి ప్రజలకు ధైర్యం చెప్పి భరోసానిచ్చిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

జనసముద్రం న్యూస్ మియాపూర్ జూలై 01 : ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎంఎ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు ఈ రోజు కాలనీ లో పర్యటించి ఆందోళనకు గురి అవుతున్న పేద ,మధ్య తరగతి ప్రజలకు ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటాం అని ఎటువంటి ఆందోళన చెందవద్దు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

గతంలో జిహెచ్ఎంసి కమిషనర్ గా ఉన్న జనార్ధన్ రెడ్డి,అధికారులు స్వయంగా వెళ్లి భూమి ఆక్రమణ జరుగకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) వేస్తాం అని ప్రతిపాదించగా అప్పట్లో హెచ్ఎండిఎ లో పనిచేసే కొంత మంది అధికారులు వ్యాపారం చేస్తున్నారు అని కమిషనర్ కి మాకు ప్రజల నుండి వినతి పత్రం ద్వారా తెలియచేయడం జరిగినది. కంచె వేయకుండా అప్పట్లో అడ్డుకున్నారు అని, ఇంత మంది అధికారులు ఉన్న ఈ రకంగా అక్రమాలు జరుగుతున్నాయి అని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ,15 రోజులుగా ఆ భూమి ని కబ్జా చేయాలని ఇతర జిల్లాల నుండి ,ఇతర ప్రాంతాలనుండి భారీ ఎత్తున్న వచ్చి సమావేశాలు నిర్వహించి, దావత్ లు చేసుకుంటూ భూమి కబ్జా చేస్తుంటే ప్రభుత్వ వ్యవస్థలు అన్ని నిమ్మకు





నీరెత్తనట్టు మిన్నుకుండి పోయి అశ్రద్ధకు నిదర్శనంగా నిలిచాయి అని అనటంలో ఎటువంటి సందేహం లేదు అని ఎమ్మెల్యే అన్నారు.

గత 30 నుండి 35 సంవత్సరాలుగా ఇప్పటి వరకు నివసిస్తున్న పేద ,మధ్య తరగతి కుటుంబాలకు మంచి నీటి వసతి, డ్రైనేజి,సీసీ రోడ్లు , వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, మేము ఎప్పుడు 30 నుండి 35 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు మద్దతుగా నిలబడినాం అని అన్నారు.

పాత ఇండ్ల జోలికి వెళ్లకుండా నూతనంగా కబ్జా చేసి నిర్మించిన ఇండ్లను మరియు కబ్జాదారులను నిరోదించండి అని మాకు ఎటువంటి అభ్యంతరం లేదు కానీ 350 మంది పాత ఇండ్లకు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదు అని ఎమ్మెల్యే తీవ్రంగా ఆక్షేపించారు.

ఎంతో కాలంగా నివాసం ఉంటున్న ,పేద, మధ్య తరగతి కుటుంబాలకు మరియు పార్టీలకతీతంగా మద్దతు ఇస్తాం అని, వాటి జోలికి వస్తే పేద కుటుంబాలకు అండగా నిలబడుతామని ఎమ్మెల్యే తెలియచేసారు.

గతంలో కోర్టు క్రమబద్దీకరణ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని, యాథాస్థితి (స్టేటస్ కో) మెయింటైన్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఇప్పటి వరకు నివాసం ఉంటున్న పేద వారికి న్యాయం చేయాలని, కొత్తగా కబ్జాకు గురయ్యే భూమి ని కాపాడాలని, ప్లాట్లు చేసి వ్యాపారం చేసే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, కృష్ణ రావు, జంగం మల్లేష్, రాజు గౌడ్, శివ , వెంకటేష్, నరేష్, రాజు, దశరథ్, రహ్మతుల్లా, భీమ్ రాజు, నర్సింలు గౌడ్ ,నాగరాజు, పాండు, మరియు మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల కోసమే రైతు భరోసా పథకం రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

**- రైతుబంధు పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణ**
**- సంఘ అధ్యక్షులు కందిబండ సత్యనారాయణ**

జనసముద్రం ప్రతినిధి మునగాల
ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం మునగాల సంఘ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ అదేశం మేరకు రైతు బందు పథకం పై రైతుల యొక్క అభిప్రాయములుమరియుసూచనలు తెలియజేయుట కొరకు సంఘ అధ్యక్షులు కందిబండ సత్యనారాయణ అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో రైతులు వారి యొక్క అభిప్రాయములు మరియు



సూచనలు తెలియజేయగా రాత పూర్వకంగా తీసుకొని తీర్మానం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమానికి జిల్లా సహకార ఆడిట్ అధికారి/ డిప్యూటీ రిజిస్టార్ పద్మ,అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాణోతు క్రిష్ణ,మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్,వ్యవసాయ శాఖ క్లస్టర్ ఏ ఈ ఓ ముస్తఫా, సంఘ డైరెక్టర్ లు వీరభద్ర రావు,భూక్యా చంద్రు, మరియు గ్రామాల రైతులు గోపిరెడ్డి కోటి రెడ్డి, కాసర్ల రంగా రావు, ఉప్పుల యుగేందర్ రెడ్డి, కాసాని వీరయ్య, రణబోతు వీరారెడ్డి , బొంతు వేంకటేశ్వరరావు,గోపిరెడ్డినాగిరెడ్డి,బొళ్ళరామిరెడ్డి, సంఘ సిబ్బంది కార్యదర్శి రాజుల బసవయ్య , తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎంపిటిసిల ఆత్మీయ పదవి వీడ్కోలు సన్మానం కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపిటిసిల ఆత్మీయ పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యావ్యవస్థ బాగుపడితేనే భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,మండల ఎంపీటీసీలఫోరంఅధ్యక్షులుగోరుకంటిబాలచందర్,



ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,తహసీల్దార్ శ్రీధర్,స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# ఆపరేషన్ ముస్కాన్ - ఎక్స్

జనసముద్రం న్యూస్ జులై 01
ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ కొరకు కన్వర్జెన్స్ మీటింగ్ సైబరాబాద్ CP కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశం తప్పిపోయిన పిల్లలను గుర్తించడం మరియు భిక్షాటన, ర్యాగ్-పిక్కింగ్, బాలకార్మికులు, అక్రమ రవాణా, బాండెడ్ లేబర్ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ పనితీరుపై దృష్టి సాధించింది. సైబరాబాద్ పోలీసులు "ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్"ని 1 జూలై 2024 నుండి 31 జూలై 2024 వరకు కొనసాగుతుంది. ఈ చొరవ నిరాశ్రయులైన పిల్లలను మరియు భిక్షాటన ఎంచుకునే పిల్లలతో సహా బాల కార్మికులను రక్షించడం మరియు పునరావాసం కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీసు కానిస్టేబుల్‌లు (ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్‌తో సహా) మొత్తం 11 బృందాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు అక్రమ రవాణాలో చిక్కుకున్న పిల్లలను గుర్తించి, రక్షించడం/పునరావాసం కల్పించడం. కన్వర్జెన్స్ మీటింగ్ సందర్భంగా,సైబరాబాద్ ఉమెన్ & చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ (డబ్ల్యూ& సిఎస్ డబ్ల్యూ) డిసిపి కె.సృజన వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి "దర్పన్" అనే ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా సైబరాబాద్ డబ్ల్యూ అండ్







సీఎస్‌డబ్ల్యూ డీసీపీ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ టీమ్‌లకు అన్ని భాగస్వామ్యశాఖలు సహకరించి, సమన్వయం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమానికి అన్ని స్టేక్‌హోల్డర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ కె.సృజన, సైబరాబాద్ బృందాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. 'ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్' జూలై నెలాఖరు వరకు కొనసాగుతుందని, వాటాదారుల విభాగాల మద్దతుతో సైబరాబాద్‌లోని ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. జేమ్స్ బాబు తెలిపారు. మునుపటి కేసుల డేటా ఆధారంగా పిల్లలు బలవంతంగా ప్రసవానికి గురవుతున్న క్లస్టర్‌లు/హాట్‌స్పాట్‌లను పోలీసులు గుర్తించారు. "మా బృందాలు, ఇతర స్టేక్‌హోల్డర్ విభాగాలతో పాటు, రెస్క్యూ మరియు పునరావాస పనులను సమన్వయం చేస్తాయి" అని బి. జేమ్స్ బాబు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కె. సృజన, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ వి. ప్రసన్న కుమార్, ఏసిపి, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ ఎ.ఎం. రాజా రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, మేడ్చల్ మరియు సంగారెడ్డి జిల్లా కె. నరేందర్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, రంగారెడ్డి జిల్లా డా. సృజన, డి ఎం హెచ్ ఓ, రంగారెడ్డి జిల్లా డాక్టర్ శైలజ, వైద్యాధికారి, రంగారెడ్డి జిల్లా డా. నాగ నిర్మల,డి ఎం హెచ్ ఓ సంగారెడ్డి సాయి సుమన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మేడ్చల్ జిల్లా ఎండి. ఇంతియాజ్ రహీమ్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డి సి పి ఓ), మేడ్చల్ జిల్లా కె. వినీల, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మేడ్చల్ జిల్లా దేవేంద్ర చారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రంగారెడ్డి జిల్లా అందె వెంకటేశ్వర్లు, బచ్‌పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర సమన్వయకర్త బి. జేమ్స్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏ హెచ్ టి యు, సైబరాబాద్ ముత్తు యాదవ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ , సైబరాబాద్ ఏహెచ్‌టీయూ, సైబరాబాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఓసిపి బ్లాస్టింగ్ లు భయాందోళనలో సింగిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు నివాస గృహాలకు బీటలు

జనసముద్రం : జూలై 1
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సింగిరెడ్డి పల్లె ఆమ్లెట్ ఆఫ్ జల్లారం గ్రామానికి చెందిన ఇండ్లు వ్యవసాయ భూములను 2008 సంవత్సరంలో ఆర్ .జి 1 ఏరియా జీడికే 11 ఇంక్లైన్ ఓసిపి 5 ప్రాజెక్టు కింద ఇళ్లను , వ్యవసాయభూములనుకోల్పోయామనిపునరావాసిత కాలనీ ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నూతన ఆర్ సి సి బిల్డింగ్ లు , సిమెంట్ రేకులు నిర్మించుకొని స్థిర నివాసంగా ఉన్నామని వారు నిర్మించుకున్న నూతన ఇండ్లు ఆర్జి 2 , ఓసిపి 2 , ఓసిపి 3 ఆర్ జి 1 ఏరియా ఓసిపి 5 ప్రాజెక్టుల బ్లాస్టింగ్ల వలన గోడలు బీటలు ఏర్పడటం బ్లాస్టింగ్ లో పనుల కారణంగా ఇంట్లోని వంట సామాగ్రి క్రింద పడిపోవడం ఈ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కు





బిక్కుమంటూ జీవిస్తున్నారని ఓసిపి బ్లాస్టింగ్ పనుల వలన దుమ్ము , ధూళి అంతయు గ్రామ ఇండ్లపై పడి ఇంట్లోకి దమ్ము చేరి మొత్తం ఇండ్ల పరిసరాలను వాయు కాలుష్యంతో నింపుతున్నదని దీనికి కారణంగా చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుచున్నారని వృద్ధులు కూడా అనారోగ్యాల బారిన పడుచున్నారని తాతల తండ్రుల కాలం నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నామని సింగరేణి సంస్థ చేపట్టే బ్లాస్టింగ్ల పనుల వలన మా కుటుంబ జీవన వ్యవస్థ చిన్నాభిన్నమై లక్షలు పెట్టి నిర్మించుకున్న ఇండ్లను వదిలిపెట్టి భవిష్యత్తులో వలస కూలీలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని సింగరేణి సంస్థ వారు గ్రామ ప్రజల జీవన విధానాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిబంధనలను అతిక్రమించి బ్లాస్టింగ్ పనులు చేయుచున్నదని సింగరేణి సంస్థ వారి బ్లాస్టింగ్ పనుల నుండి మా జీవన విధానాన్ని , మా అస్తిత్వాన్ని కాపాడాలని తేదీ : 1 జూలై 2024 సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం లో సింగిరెడ్డి పల్లె గ్రామ బాధితులు ఆర్.నరేష్ , డి. సతీష్ , ఈ , రవి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# ప్రజల గడప వద్దకే పాలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు

## 48వ వార్డులో పెన్షన్ పంపిణిలో విష్ణు కుమార్ రాజుతో కలిసి పాల్గొన్న గంకల కవిత అప్పారావు

జనసముద్రం న్యూస్,కంచరపాలెం,
విశాఖపట్నం,జూలై1
విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 48వ వార్డులో సోమవారం నాడు ఉదయం లబ్ధిదారులకు 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంనకు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పెన్మత్స విష్ణు కుమార్ రాజు,ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త పసుపులేటి ఉషా కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజును,పసుపులేటి ఉషా కిరణ్ ను గంకల కవిత అప్పారావు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చమ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు ఆయన చేతులు మీదుగా



పంపిణి చేసారు.ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జేజేలు పలుకుతూ పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎన్ టి ఆర్ భరోసా పేరుతో పేదల బ్రతుకుల్లో పండగ తెచ్చింది అని అన్నారు. జూలై 1 వచ్చింది ఎన్ టి ఆర్ భరోసా పేరుతో పేదల బ్రతుకుల్లో పండగ తెచ్చింది అని సచివాలయం సిబ్బంది వార్డ్ పరిధిలో గల లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం జరిగిందని వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు మరియు ఒంటరి మహిళలకు "ఎన్టీఆర్ భరోసా" పేరుతో పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు.గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గంకు రారాజుగా విష్ణు కుమార్‌రాజుఅత్యంతమేజారిటీతోగెలిపించుకోవడం జరిగిందని రానున్న రోజులలో విష్ణు కుమార్ రాజు సహకారంతో వార్డు లో పలు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని,పెంచిన పింఛను బకాయిలతో సహా ఇంటికొచ్చి ఇవ్వడంతో ప్రజలు సంబరాలు చేసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,జనసేనపార్టీఅధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యుటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

## యం. యల్. ఏ.మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఘనంగా ఎన్టీఆర్ భరోసా చేపట్టిన కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ చింతూరు జులై 01:
అల్లూరి జిల్లా రంపచోడవరం చింతూరు మండల పరిధిలోని ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయితీ లో ఘనంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక కార్యక్రమం చేపట్టిన ఎన్డిఏ కార్యాకర్తలు నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల.శిరీష దేవి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్.మే.జూన్ మూడు నెలలో మిగిలి ఉన్న నగదు తో కలిపి జూలై నెలలో మిగిలి ఉన్న 4000పెన్షన్ కలిపి మొత్తం 7000రూపాయలు. లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పెన్షన్ లబ్దిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వం



లో పెంచిన పెన్షన్ నగదు ను నాలుగు దఫాలుగా పెంచారు అని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి నెలలో ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో చింతూరు మండల సీనియర్ నాయకులు తుర్రం తమ్మయ్య సవలం గంగరాజు వార్డ్ మెంబర్ సున్నం జోగయ్య మడకం వెంకయ్య మడకం రాజు జనసేన పార్టీ నాయకులు బాబి శివ పవన్ వెంకటేష్ సర్పంచ్ వైస్ ఏంపిపి వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బంది మరియు పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా (పిహెచ్సి) హాస్పిటల్ నందు డా. (మౌనిక ) కి మరియు బీబీనగర్ ఉషోదయ హాస్పిటల్ చైర్మన్ డా.సత్యనారాయణ, డా.దుర్గా ప్రసాద్ కి సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది.మరియు డాక్టర్స్ అందరికి డాక్టర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి,ఎంపీటీసీ-3టంటంభార్గవ్,హెూలీయా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,సీనియర్ నాయకులు కాసుల ఆంజనేయులు,మాజీ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పాలంచి శ్రీకాంత్,పంజాల సదానంద గౌడ్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,బూరి సుదర్శన్, నరహరిలాలయ్యగౌడ్,ఉండింటిశ్రీధర్,నర్సింగ్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








# ఎంపీటీసీల పదవి విరమణ సన్మాన కార్యక్రమం





యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం మరియుఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీపీ నరాల నిర్మల వెంకట్ స్వామి,జెడ్పీటీసీ బీరు మల్లయ్య,ఎంపీటీసీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యాస భుజంగారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు


యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు యాస భుజంగారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,బీజేపీకి వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురకంటి జంగా రెడ్డి,గడ్డం జంగా రెడ్డి,పదరాజు ఉమాశంకర్, నల్లమసశేఖర్‌గౌడ్,పాదంశ్రీశైలం,తోటవెంకటేష్,ఉప్పలచరి,



కసగోనికొండల్,గోరుకంటివినోద్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కలెక్టరేట్లో ప్రజావాణి

యాదాద్రి భువనగిరి జిల్లా జులై. 01,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధిజనసముద్రంన్యూస్:
భువనగిరికలెక్టరేట్లో ప్రతి సోమవారంనిర్వహించేప్రజావాణి కార్యక్రమాన్నినిర్వహించారు.
ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతు హాజరై అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా దరఖాస్తులనుఅధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్,గంగాధర్,ఏవో జగన్మోహన్ రెడ్డి,జెడ్పీ సీఈవో శోభారాణి అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కి ఆరు ఫిర్యాదులు



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 1
సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఆరు ఫిర్యాదులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.టౌన్ ప్లానింగ్ సెక్షన్ కు అక్రమ నిర్మాణాలపై రెండు ఫిర్యాదులు,టాక్స్ సెక్షన్ కు రెండు,ఇంజనీరింగ్ సెక్షన్ కు రెండు ఫిర్యాదులు రోడ్లు, డ్రైనేజీ కాల్వపూడిక పై ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆ శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్, శానిటేషన్,టాక్స్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసును పునరుద్ధరించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి కొన్ని రోజుల క్రితం బస్సు సర్వీస్ను రద్దు చేశారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే డిపో మేనేజర్ తో మాట్లాడి గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## జీలుగుమిల్లి మండలం లో PHC కేంద్రం లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు 1)డెంగ్యూ అతిసారా వ్యాధి నుండి అవగాహన

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
ఏలూరు జిల్లా జీలుగు మిల్లి మండలం మండల కేంద్రంలో
1) డెంగ్యూ
2) అతిసారా వ్యాధి నుండి పిల్లల్ని రక్షించండి... కార్యక్రమం లో పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు పాల్గొని..రిబ్బన్ కట్ చేసి... చిన్న పిల్లలకు బ్రేడ్లు, ఫ్రూట్స్ అందజేశారు... ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటువంటి కార్యకమాలు ఏజెన్సీ ప్రాంతం లో విస్తృతం చేస్తూ అవగాహనా కల్పించాలి.మరియు వర్షకాలం సమిపించింది కాబట్టి, డెంగ్యూ, విష జ్వరాలు పట్లా వైద్య సిబ్బంది అప్రమత్తం గా ఉంటూ ప్రతి గ్రామం శానిటైజెషన్ చేస్తూ రక్షణ కవచం గా పనిచేయాలని ఆదేశించారు..
. ఏవిధమైన ఇబ్బంది వచ్చినా నేరుగా ఎమ్మెల్యే కి తెలుపమన్నారు... ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ఎంపీడీఓ మంగతాయారు DMHO Dr. సురేష్ Dr. గాయత్రి ,Dr. హదిది S.O పి. పెద్ది రాజు,



వైద్య సిబ్బంది, NDA మండల నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు...

## అనంతలో పెంచన్ల పండుగ



జన సముద్రం న్యూస్,01జూలై,అనంతపురం.
అనంతపురం అర్బన్ MLA శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి 42వ డివిజన్ పరిధిలో మొదలైన చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగ గడచిన 3 నెలల బకాయిలతో కలిపి పెంచిన పింఛను రూ7,000/- పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని

## పి అంకంపాలెం గ్రామంలో శ్రీశ్రీ శ్రీ గంగానమ్మ జాతరలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి అంకంపాలెం గ్రామంలో శ్రీ శ్రీ గంగానమ్మ జాతర కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు శ్రీ బాలరాజు ఉమ్మడి గోదావరి జిల్లాల జనసేన కార్యదర్శి గద్దమడుగు రవికుమార్ మండల అధ్యక్షుడు పసుపులేటి రాము పాల్గొని అంకంపాలెంలోని గ్రామస్తులు12 సంవత్సరాలకు వచ్చే జాతర వేడుకలో జనసేన నాయకులు పాల్గొనడంతో ఆనందకరంగా ఉందని ఎమ్మెల్యే బాలరాజుని గ్రామాల్లో ఉన్నటువంటి శ్రీ కోదండ రామాలయానికి స్వాగతి ఇచ్చి సత్కారాలతో ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పి అంకంపాలెం గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు






## పెన్షన్ల పంపిణీలో చేతివాటం చూపించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడు జిల్లా, మాచర్ల. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాచర్ల పట్టణంలోని తొమ్మిదో వార్డ్ ఎరుకల కాలనీలో పెన్షన్ లబ్ధిదారుల వద్ద 500 రూపాయలు తగ్గించి 6500 ఇస్తున్నారని తన దృష్టికి రాంగానే వెంటనే స్పందించి ఆ అధికారుల మీద తగు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మాచర్ల కమిషనర్ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. ఏదైతే అధికారి తీసుకున్న 500 రూపాయలు తిరిగి లబ్ధిదారులకు అందించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు మరియు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి. పి.ఎం.పి మరియు గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివి

జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడు జిల్లా, మాచర్ల. సోమవారం రోజు డాక్టర్స్ డే సందర్భంగా మాచర్ల పట్టణంలో మాచర్ల డివిజన్ ఆర్.ఎం.పి పి.ఎం.పి మరియు గ్రామీణ వైద్యుల సమక్షంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రధమ చికిత్స చేసే ఆర్.ఎం.పీ ,పి.ఎం.పి వైద్యులు అందుబాటులో ఉండటంవల్ల మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏడుకోట్ల మంది ప్రజలకి సరిపోయే క్వాలిఫై డాక్టర్స్ మరియు చిన్నాచితక జబ్బులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేసే, డాక్టర్స్ గ్రామీణ ప్రాంతాలలో లేకపోవటం వల్ల, అదే ఆర్.ఎం.పి. ,పి.ఎం.పి వ్యవస్థ మారు మూలనున్న గ్రామాల నుండి పట్టణ ప్రాంతాల్లో, శివారు ప్రాంతాలలో ఉండే పేద ప్రజలు ఎంతోమందికి తక్కువ ఖర్చుతో ప్రధమచికిత్స చేస్తుంది
ఈ ఆర్ఎంపీ,పీఎంపీ వ్యవస్థ. లేకపోతే వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుంది. కాబట్టి



ప్రభుత్వం వారు గమనించి ఎన్నో సంవత్సరాల నుండి వైద్య వృత్తి చేస్తున్నటువంటి ఆర్ఎంపి &పి.ఎం.పి వైద్యులు అందరికీ కూడా తగిన శిక్షణ ఇచ్చి గవర్నమెంట్ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు, పట్టణ శివారు ప్రాంతంలో ఉండే పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని, ప్రభుత్వం వారిని మాచర్ల డివిజన్ ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ వారు కోరుచున్నారు.

## పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న టీడీపీ, జనసేన కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూలై 1,
పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.
చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ , మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు 8వ వార్డు లోని 86వ బూత్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొనటం జరిగింది.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పండుగ రైల్వే కోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డి, కుటుంబం,శాసనసభ్యులు అరవ శ్రీధర్

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జులై 01 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా.రూపానంద రెడ్డి, వారి ధర్మపత్ని ముక్కా వరలక్ష్మి రెడ్డి, వారి తనయులు ముక్కా సాయి విశాల్ రెడ్డి, ముక్కా. సాయి వికాస్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి గారి సతీమణి, మహిళ యువ రాష్ట్ర నాయకురాలు ముక్కా .శిరీష రెడ్డి, రైల్వే కోడూర్ యువ శాసనసభ్యులు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కొక్క గ్రామ పంచాయితీ గ్రమాలనందు ఒక్కొక్కరు ఆ గ్రామాలలోని ఎన్. డి. ఏ. నాయకులతో కార్యకర్తలతో కలిసి పెన్షన్ల పండుగలో పాల్గొని అర్హులందరికీ పెన్షన్లను అందించారు భారీ సంఖ్యలో అన్ని గ్రామాలలో కార్యకర్తలు నాయకులు పండుగ వాతావరణము లాగా పాల్గొన్నారు ఓబులవారిపల్లి మండలం టిడిపి ఇన్చార్జ్ వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో వారి పరిధిలో ఉన్న గ్రామాలలో పెన్షన్ల పంపిణీ జరిగినది ఓవులు వారి పల్లి మాజీ మండలాధ్యక్షులు తమ్మెద. తిరుపాల్ ఆధ్వర్యంలో, గుఱ్ఱివారిపల్లి పంచాయతీ రాళ్లచెరువు పల్లి పంచాయతీ పెద్దఓ రంపాడు పంచాయతీలలో మాజీ మండల అధ్యక్షులు తమ్మిద తిరుపాల్ ఆధ్వర్యంలో పెన్షన్ల పండగ పంపిణీ కార్యక్రమం జరిగినది , ముక్కావారి పల్లి గ్రామపంచాయతీ నందు మాజీ సర్పంచ్ వర్యులు ముక్క మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం కొనసాగింది, మంగంపేట



గ్రామపంచాయతీ నందు సీనియర్ నాయకులు అనుములగుండం చంద్రమోహన్, ఓబులవారిపల్లి మాజీ ఉప మండల అధ్యక్షులుగూనిపాటి. చిన్న రాయుడు, ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ పండుగ కార్యక్రమం కొనసాగింది, చలం పాలెం గ్రామం పరిధిలో యువ నాయకులు సాల్వ రమణ రాజు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ పండుగ కార్యక్రమం కొనసాగింది, చిన్న ఓ రం పాడు గ్రామపంచాయతీ నందు ప్రముఖ ఎన్నారై ట్రాన్స్పోర్ట్ అధినేత టిడిపి నాయకులు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం కొనసాగింది బొమ్మ వరం గ్రామపంచాయతీ నందు యువ నాయకులు తిమ్మిరాజు ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగింది, ఎల్లయ్య పల్లి గ్రామపంచాయతీ టిడిపి నాయకులు ఏనుక జయరామయ్య ఆధ్వర్యంలో వారి తనయులు ఏనిక నాగరాజ్ ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ పండుగ కార్యక్రమం కొనసాగింది రైల్వే కోడూరు పట్టణ పరిసర ప్రాంతాలలో టిడిపి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు చేతుల మీదుగా దివ్యాంగులూర్తుల వితంతువుల పెన్షన్ల పంపిణీ పండుగ కార్యక్రమం కొనసాగింది రైల్వే కోడూరు పట్టణం ప్రధాన నగరం నందు జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర మరియు యువ నాయకులు రాయలసీమ ఏకైక జనసేన ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజా పాల్గొన్నారు రైల్వే బోర్డు నియోజకవర్గం వ్యాప్తంగా ఓబులు వారి పల్లి మండలం, పుల్లంపేట మండలం, రైల్వే కోడూరు మండలం, చిట్వేలు మండలం, పెనగలూరు మండలం ఐదు మండలాలలోనూ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానందరెడ్డి, మరియు వారి సతీమణి వరలక్ష్మి రెడ్డి, వారి తనయులు సాయి విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి, చిన్న కోడలు శిరీష రెడ్డి, యువ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాంతాన్ని ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ కార్యక్రమంలో పాల్గొని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రత్యేకమైనటువంటి పెన్షన్ల పండుగ రూపానంద రెడ్డి ఆనందంలో నియోజకవర్గ ప్రజలు ప్రత్యేకమైన వసంతాల పండుగను జరుపుకున్నారు.

## పెన్షన్ల పంపిణీలో చేతివాటం.. సచివాలయ ఉద్యోగి సస్పెండ్

జనసముద్రంన్యూస్, జూలై 1,
పల్నాడు జిల్లా, మాచర్ల.
ఏపీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండగలా సాగుతోంది. మాట ఇచ్చిన ప్రకారం బకాయిలతో కలిపి పెంచిన పెన్షన్ అందజేస్తున్న చంద్రబాబుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు లబ్ధిదారులు. అయితే పెన్షన్ల పంపిణీ విషయంలో సిబ్బంది ఎవరైనా చేతివాటం ప్రదర్శిస్తే వెంటనే వేటు పడుతుందని ప్రభుత్వం ప్రత్యక్ష వార్నింగ్ ఇచ్చింది. ప్రభుత్వ ఖజానా నుంచి వేలకు వేలు జీతం తీసుకుంటున్నా ఓ ఉద్యోగి బుద్ధి మారలేదు. ఇవాళ పెన్షన్లు పంపిణీ చేస్తూ.. వృద్ధుల దగ్గర నుంచి



500 చొప్పున వసూలు చేశాడు. ఇప్పుడా విషయం బయటపడడంతో చివరికి సస్పెన్షన్‌కి గురయ్యాడు. పల్నాడు జిల్లా మాచర్లలో జరిగిందీ ఘటన. ఓ సచివాలయ ఉద్యోగిని విచారణ తర్వాత ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. పెన్షనర్ల దగ్గర రూ.500 చొప్పున వసూలు చేశాడని ఆరోపణపై వెంటనే విచారణ జరిపి నిర్ణయం తీసుకున్నారు. బాలునాయక్‌పై బాధితులు ఫిర్యాదుతో అతన్ని సస్పెండ్ చేసినట్టు చెప్పారు మున్సిపల్ కమిషనర్. మాచర్లలోని 9వ వార్డు సచివాలయంలో ఈ ఘటన జరిగింది. వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ మూఢావత్ బాలు నాయక్ ఇప్పుడు వృద్ధుల పెన్షన్ డబ్బుల నుంచి ఐదేసి వందలు తీసుకుని ఉద్యోగం పోగొట్టుకున్నారు.

## పరిసరాలు శుభ్రత లోపించడం వలన అనేక వ్యాధులు వస్తాయి. డి ఎం అండ్ హెచ్ వో వెల్లడి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 1
వాతావరణం మార్పు వలన అతిసార వ్యాధి మరియు జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ షర్మిష్టా సూచించారు స్టాఫ్ దయేరియా కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లో సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ అతిసార వ్యాధితో కొన్ని లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని కలుషితమైన నీరు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన నీళ్ళ విరోచనాలు, టైఫాయిడ్, కామెర్లు మొదలు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ముఖ్యంగాచిన్నపిల్లల్లోఅతిసారంచాలాప్రమాదకరమ




ని కాబట్టి భోజనానికి ముందు చేతులు పరిశుభ్రపరచుకోవాలని దయేరియా నివారించడానికి తరచూ ఓఆర్ఎస్ ద్రావణం త్రాగాలని, జింక్ టాబ్లెట్స్ 14 రోజులు తీసుకోవాలని సూచించారు అలాగే వర్షాకాలంలో అధిక వర్షాల వలన కీటకాల విజృంభించి కీటకల ద్వారా ముఖ్యంగా దోమ ద్వారా డెంగు మలేరియా చికెన్ గునియా మొదలుగు ప్రాణాంతక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వర్షపు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా ఫ్రైడేడ్రై డే ఆచరించాలని సూచించారు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ డయేరియా వ్యాధి చిన్నపిల్లల్లో చాలా ప్రమాదకరమని ఎక్కువ మరణాల సంభవిస్తాయని మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు
ఈ కార్యక్రమంలో DPMO DR. విజయలక్ష్మి,డాక్టర్ పూర్ణచంద్రరావు AO మురళీకృష్ణ,DPHNO జ్యోతి, DEMOనాగరత్నం, విజయ్, అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు, మలేరియా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 1
ద్వారకాతిరుమల మండలం గ్రామం తిమ్మాపురం పంచాయతీలో యన్.టి.ఆర్.భరోసా పెన్షన్ల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా వృద్ధులకు , వితంతువులకు పెన్షన్లు అందజేసారు ఆయన మాట్లాడుతూ ,ఇచ్చిన మాట నెరవేర్చుకోవడం మన చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆ ఘనత దక్కుతుందన్నారు
రాభోయే రోజుల్లో మన రాష్ట్రంలో ఊహించని



అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు ., ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గం జనసేనా ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు , స్థానిక మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ స్థానిక టీడీపీ. గ్రామకమిటి అద్యక్షులు ఘంటా శ్రీనివాసరావుస్థానికటీడీపీయంపి.టీసికొయ్యలమూడి సరిత నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు వాసిరెడ్డి ప్రవీణ్ మాజీ సర్పంచ్ షేక్ బాషా టీడీపి సీనియర్ నాయకులు పోలిన లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టి నాయకులు తూంపాటి పద్మవర ప్రసాద్ , ఘంటా అచ్యూతరామయ్య , వాసిరెడ్డి రామకృష్ణ , గరిమెళ్ల మురళి,కొత్తపల్లి సుబ్బారావు , కావిటి దుర్గారావు , టీడీపీ టూ మెన్ కమిటి సభ్యులు ఆచంట మోహన మురళి , ఆచంట నాని , వాసిరెడ్డి సునీల్ , సాయిన రామకృష్ణ , పెండ్లి నాగేంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయోరియా నివారణ పై అవగహన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్:బిక్కవోలు,జులై:01**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రాష్ట్ర ప్రభుత్వం జూలై 1 నుండి ఆగష్టు 31 వరుకు నిర్వహిస్తున్న డయోరియా నివారణ కార్యక్రమం ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి దుర్గాదేవి ఆధ్యర్వంలో బిక్కవోలు గ్రామ పెద్దలుపల్లివాసు,శివరామకృష్ణాచౌదరి,సాయిబాబారెడ్డి,శ్రీనివాస్ రెడ్డీ తదితరలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.వర్షకాలంలో వచ్చె వివిధ రకాల అంటువ్యాధులు కలరా,మలేరియా,డయోరియామరిలముఖ్యంగా వాంతులు,విరేచనోలు వంటి వ్యాధులు నివారణకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలియజేసారు.ప్రజలుకు అవగహన కల్పించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా వ్యక్తిగత పరీశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగహన కల్పించడం జరుగుతుందని తెలియజేసారు.అలానే బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఒకటవ సచివాలయ పరిధీలో హెల్త్ సిబ్బంది,గ్రామ పెద్దలుమరియా ఎన్ డి ఏ నాయకులు కలిసి డయోరియా నివారణ పై అవగహన కార్యక్రమం మొదలుపెట్టారుని తెలియజేసారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

- పేదలకు మేలు చేయడమే చంద్రబాబు లక్ష్యం...
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు... ఎంతో గర్వంగా ఉందన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..





గోకవరం .జనసముద్రం న్యూస్ జూలై 1 గోకవరం మండలంలో తిరుమలాయపాలెం, రంప యర్రంపాలెం మరియు గోకవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ..

రాష్ట్రంలో 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా లబ్ధి చేకూరుతుందని, అందుకుగాను సుమారు 4400 కోట్లు లబ్ధిదారులకు అందించబడుతుందని ఆయన అన్నారు. స్వర్గీయ అన్న ఎన్టీఆర్ తో 35 రూపాయలతో పెన్షన్ కార్యక్రమం మొదలైందని, దానిని గతంలో చంద్రబాబు 75 రూపాయలు పెంచారని, ఆ తర్వాత వచ్చిన రాజశేఖర్ రెడ్డి 200 రూపాయలు ఇస్తే.. 200నుండి 1000 రూపాయలు చేసి, 1000 నుండి 2000 కు ఒకేసారి పెంచిన ఘనత చంద్రబాబు దక్కుతుందని నెహ్రూ అన్నారు. గడిచిన వైసిపి ప్రభుత్వం లో 2000 రూపాయలను 3000 రూపాయలు చేయడం కోసం సుమారు ఐదు సంవత్సరాల పడితే చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే ఒకేసారి 4000 వేల రూపాయలు ఒకేసారి పెంచడం దేశంలోనే మొదటిసారి అనే నెహ్రూ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్,మే, జూన్ నెలలకు గాను 3000 జులై నెలకు 4000 మొత్తం కలిపి 7000 రూపాయలు అవ్వ తాతలకు,వితంతువులకు అందించడం జరిగిందని, అదేవిధంగా వికలాంగులకు 3000 వేల నుంచి 6000 రూపాయల రెట్టింపుగా ఇచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని నెహ్రూ చంద్రబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పలు సమస్యలపై అర్జీ సమర్పించిన నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ.





జనసముద్రం న్యూస్-(దొనకొండ ప్రతినిధి) ముఖ్యంగా దొనకొండ మండలంలో సాగు. త్రాగు నీరు అందించాలని.మాదిగలకు ఉపయోగపడే ," తోళ్ల పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని" దొనకొండ లో ఏర్పాటు చేయాలని. అలాగే రాష్ట్రంలో మాదిగల పై జరుగుతున్న దాడులను ఆపాలని. దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామికి మరియు దర్శి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గొట్టిపాటి లక్ష్మీ గార్లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురికిపూడి ప్రభాకర్. పలువురు దళితులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు చేతివృత్తిపై ఉచిత శిక్షణ వలనే పేదరిక నిర్మూలన



జన సముద్రం న్యూస్ 01, విశాఖపట్నం

రాష్ట్రంలో ఎక్కడైనా 25 మంది మహిళలు గ్రూపుగా ఏర్పడితే వారికి నచ్చిన చేతి వృత్తిపై శిక్షణ కల్పించి శిక్షణలో బాగా నేర్చుకున్న వారికి ఇంటి వద్దనే ఉపాధి కల్పించేలా ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్ సంస్థ మొల్లేటి వెంకట్రావు గారు తెలియజేశారు జీవనోపాధి సమస్యగా ఉన్నవారు ఏదైనా ఇంటి వద్దనే పనిచేయాలనుకున్నవారు కి. చిన్న చిన్న చేతి వృత్తి పనులపై ఇంటి వద్దకే మెటీరియల్ పంపించి వారి చేత చేసిన పనికి తగ్గట్టు నెల నెల ఆదాయం వచ్చేలా కష్టపడి పని చేయాలనుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి మార్గం చూపించాలన్నదే మా ఆలోచన అని ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ అధినేత తెలియజేశారు మరిన్ని వివరాలకి చేతివృత్తులపై శిక్షణ పొందాలన్నా లేదా స్వయంగా చిరు పరిశ్రమ వ్యాపారాలు స్థాపించాలన్న పూర్తి వివరాలకు తెలుసుకోవడం కొరకు 8121729363/7287804086 ఈ ఫోన్ నెంబర్ సంప్రదించవచ్చని కొంత సమస్త కోసం వెబ్సైట్ www.mvrmorks,com,www. mvrgroups .com ద్వారా కూడా కొంత తెలుసుకోవచ్చని ఎం వి ఆర్ గ్రూప్ స్మాల్ స్కేల్ యూనిట్స్ సంస్థ అధినేత మొల్లేటి వెంకట్రావు గారు తెలియజేరు

## యర్రబాలెం లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ల పంపిణీ పాల్గొన్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోనియర్రబాలెం గ్రామంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఎన్టీఆర్ భరోసాసామాజికపింఛన్లపంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాదెండ్ల బ్రహ్మయ్య, నలబోతుల రవి, రాయంకుల కృష్ణ , అలవాల రామారావు , రాయంకుల వెంకట్రావు, నలబోతుల రామయ్య, గంధం మల్లయ్య (జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు), మిరియాల వెంకటేష్ , మొగిలి శీను , మొగిలి నరేంద్ర మరియు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు ప్రవీణ్ కుమార్ పీఎంపీ అసోసియేషన్ ద్వారకాతిరుమల



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ) ద్వారకాతిరుమల, జులై 1: ద్వారకాతిరుమల పీఎంపీ అసోసియేషన్ తరుపున ద్వారకా తిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందచేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ కన్వీనర్ ములకాల పానకాలు ఇతర పిఎంపీలు. మస్తాన్ వలి, సమీర్, ఆనంద్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మైనర్లు వహణాలు నడపరాదు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట జనసముద్రం న్యూస్ జులై 1

మైనర్ వ్యక్తులు బైకులు ఇతర వాహనాలు నడపడాలని ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా నడుపుతే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహణ కల్పించారు. ఒక్కరూ లైసెన్సు తీసుకొని వాహనాలను నడపాలని, మైనర్ విద్యార్థులు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ నేరాల జోలికి వెళ్లరాదని, గ్రామాలలో అపరిచితులు ఎవరైనా కనిపిస్తే పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. సెక్షన్లు మరింత తీవ్రతరంగా మారాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ,అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పలపాడు-దుర్గి తారు రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడుజిల్లా,మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని ఉప్పలపాడు నుండి దుర్గి మండలంలోని ముటుకూరు మీదుగా దుర్గి వరకు గల 17.6 కి.మీ.ల రోడ్డు 4కోట్ల రూ.ల పనులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ, జనసేన, బిజేపి కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 01,

ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ , గొడవర్తి.విద్యాసాగర్, బొమ్మ.వెంకటరామగంటయ్య ,భోగిశెట్టి. రాఘవ ఆదేశాల మేరకు కన్నాపురం గ్రామంలో ఈరోజు ఉదయం 6:00గంటల నుండి పింఛన్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఇద్దరు MPTC గ్రామ పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది,టీడీపీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడివాడ 27, 29వ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జులై.01.

ఉదయం 6 గంటలకె నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వద్దకు వెళ్లి...... పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము సాక్షాత్తు ఎమ్మెల్యేని తమ ఇంటికి రావడంతో.... ఆశ్చర్యం వ్యక్తం చేసిన పలువురు లబ్ధిదారులు.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

7వేలపెన్షన్‌నగదుఅందుకునేటప్పుడు లబ్ధిదారులు.... మోములో ఆనందం చూస్తుంటే తమ ఎంతో సంతోషంగా ఉంది.

దేశంలో ఎక్కడా లేనీ విధంగా ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న సంక్షేమ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు గర్వంగా ఉంది.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన సాగుతుందనడానికి నేడు జరుగుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమమే పెద్ద నిదర్శనం.

గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రానికల్లా 99 శాతం పింఛన్లు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకున్నాం.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి ఇన్చార్జ్ దావులూరి సురేంద్రబాబు, మున్సిపల్ ఉద్యోగులు, 27,29 వార్డుల టిడిపి మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పట్లవీడు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం





జనసముద్రంన్యూస్, జులై 1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని పట్లవీడు గ్రామమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లవీడు టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలైన బీసీ కొండలు, జి.లింగారావు, బీరవల్లి అక్కిరెడ్డి ,బీరవల్లి రామిరెడ్డి, కొండా ముసలయ్య, షేక్ గఫూర్ , సలాది వెంకట్రావు , తాటికొండ బ్రహ్మ రెడ్డి , పెద్ద లింగయ్య, చిన్న లింగయ్య , సలాది రామాంజి , బూసి ప్రకాష్ , బత్తుల చినకొండ బి మురళి కృష్ణ తాటికొండ , అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు .

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

## ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి . నూనె వెంకటేశ్వర్లు

జులై 01(జన సముద్రం న్యూస్ చింతపల్లి)

చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక చట్టా లను 44 కోడ్లు గా ఉన్న కార్మిక చట్టాలను 4 కోట్లుగా కుదించి కార్మికుల జీవితాలను తుంగలో తొక్కిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీసం భద్రత కూడా కల్పించకుండా ,ప్రభుత్వాలు వారిపై సమితి తల్లి ప్రేమ చూపుతుందని , గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ,పెళ్లి కానుకను లక్ష రుయాలకు పెంచాలని , కాన్పుకు లక్ష రూపాయలు పెంచాలని, సాధారణ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలని , పెండింగులో ఉన్న క్లెయిమ్స్ అన్ని పూర్తి చేయాలని,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మీ సేవలో తమ్ముశిష్టాన్ని తొలగించాలని , నిజమైన కార్మికులకు వేలిముద్రలు పడక రోజులు, రోజులుగా మీ సేవల చుట్టూ తిరుగుతున్నారు దాన్ని ఓటీపీ ద్వారా కొనసాగించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు శ్రీశైలం వ్యవసాయ కార్మిక సంఘం మండల కోశాధికారి సంబారి శంకర్, హాజరైనారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా పెంటమల్ల శేఖర్ ,కార్యదర్శిగా నక్కలగోని శీను ,కోశాధికారిగా గోరటి యాదయ్య ,ఉపాధ్యక్షులుగా కుర్మే టి శ్రీరాములు , కూన పరమేష్, సహాయ కార్యదర్శులుగా గోరటి కోటి ,బెల్లంకొండ శ్రీనివాస్ ,అయితే పాక సుభాష్,20 మంది కౌన్సిల్ తో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# నేడు చింతపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

**జూలై1 (జన సముద్రం న్యూస్ చింతపల్లి)**

చింతపల్లి మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని నేడు 12 గంటలకు గౌరవనీయులు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతులమీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది . కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి ఆహ్వానించువారు చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఊరురా పెన్షన్లు పండగ

## పెన్షన్లు కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.రాఘవేందర్ రెడ్డి, నరవ రమాకాంత్ రెడ్డి





జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ భోరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలసి ఎన్.రాఘవేంద్ర రెడ్డి,తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో పింఛన్లను పంపిణీ చేశారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రతి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా ఎన్.రాఘవేందర్ రెడ్డి, నరవ రమాకాంత్ రెడ్డి అందజేశారు. అలాగే వారు మాట్లాడుతూ ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్లను పెంచుతామని హామీ ఇవ్వడం, ఆ హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎన్.రాఘవేంద్ర రెడ్డి, రమాకాంత్ రెడ్డి అన్నారు. అనంతరం మండలంలో నూతనంగా డీలర్ ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నెలసరి బియ్యం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బసలదొడ్డి ఈరన్న, జనసేన మండల అధ్యక్షుడు గణేష్, డి మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు,విజయ్ కుమార్, తలారి అంజి, భాష, బొగ్గుల తిక్కన్న, డీలర్ ఆదాము.డీలర్ ఇమ్మానియేలు. రాముడు టీఎన్ఎస్ఎఫ్ సుధాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే 7000 పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కారంపూడి పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ



జనసముద్రంన్యూస్, జూలై 1,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. తమకి పెన్షన్ పెంచుతూ అది ఇంటి వద్దకే వచ్చి డబ్బులు ఇచ్చి ప్రతి పేదవాడి ఇంటికి తమ ఇంటికి పెద్దకొడుకుగా బాధ్యత గా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పెన్షన్ దారులు వృద్ధులు పాలాభిషేకం చేశారు
తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో ఎన్నికలకు ముందే ప్రకటించిన విధంగా 7000 పెన్షన్ పంపిణీ తో కార్యక్రమం ప్రతి ఊరిలో ప్రతి వీధిలో పండగ వాతావరణం నెలకొంది అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోను నిర్వహించారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కారంపూడి లో పట్టణం టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో నిరుపేదలకు వృద్ధులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కటికల బాలకృష్ణ మాట్లాడుతూ ముందుగా తమ అధినేత ప్రకటించిన విధంగా పెన్షన్ 7000 రూపాయలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేశామని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఎవరు ఎటు తిరగాల్సిన పని లేకుండా తమ ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నామ ని రానున్న రోజుల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీకి కట్టుబడి ఉంటామని ప్రజల సేవ చెయ్యడమే తమ ధ్యేయమని సందర్భంగా వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు తండా మస్తాన్ జానీ ,ఎస్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్, నాగేటి హనుమయ్య, తోకల శరత్ మరియు పట్టణ మండల టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల పండుగ రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్





(జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై 1: ఆంధ్ర ప్రదేశ్ లో సంక్షేమ పండుగలు ప్రారంభం. 7000 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణితో ఆంధ్రాలో తొలి పండుగ లో భాగముగా ద్వారకాతిరుమలలో గోపాలాపురం శాసన సభ్యులు మద్ది పాటి వెంకటరాజు ఎన్డీఏ కూటమి నేతలు చేతులు మీదుగా శ్రీకారం చుట్టారు, తదుపరి ద్వారకాతిరుమలలో గ్రామ పరిసర ప్రాంతాల్లో పుట్ట దగ్గర లబ్ధి దారులుకి పెన్షన్లు అందజేసిన, తెలుగు దేశం పార్టీ, గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ,ఏలూరు జిల్లా సెక్రెటరీ కురాకుల బుజ్జి యాదవ్,బీసీసెల్అధ్యక్షులురేవూరివెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు గువ్వల మావుళ్ళరావు, వీసం నాగబాబు, జనసేన వీర మహిళ మనుబోలు అరుణ , రావెళ్ల పనింద్ర చౌదరి, బీసీ గ్రామ నాయకులు తాటి చిన్ని, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోట అంజనీ కుమార్,బిజేపి గ్రామ నాయకులు మెట్టపల్లి మాణిక్యాలరావు, పూజారి సీతయ్య, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇంత పెద్ద మొత్తంలోపెరిగిన పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు , జై చంద్రబాబునాయుడు, జై పవన్ కళ్యాణ్, జై మోడీ , జై మద్దిపాటి, అంటూ నినాదాలు చేశారు.

## ఇకపై 420 కాదు.మోసానికి సెక్షన్ 318

## కొత్త చట్టం లో పలు నేరాలు, సెక్షన్ లలో మార్పులు.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 జులై దేశ వ్యాప్తంగా జులై 1 నుండి కొత్త చట్టం అమలులోకి రావడం జరిగింది.
దీనిలో భాగంగా పలు రకాల నేరాలకు సంబంధించిన సెక్షన్ లలో కీలకమైన మార్పులు చోటుచేసుకున్నాయి.
చీటింగ్ (మోసపూరితం) కేసు కు పాత చట్టం లో ఉన్న సెక్షన్ 420 ని కేంద్రం భారతీయ న్యాయ సంహిత లో తొలగించింది.
ఇకపై ఆ చీటింగ్ కేసు నేరం సెక్షన్ 318 పరిధిలోకి వస్తుంది. దేశ ద్రోహాన్ని సెక్షన్ 124A నుండి 152 కి, పరువు నష్టము సెక్షన్ 499 నుండి 356 కి, అత్యాచార నేరాన్ని సెక్షన్ 375 నుండి 63కి, సెక్షన్ 376D ని తొలగించి గ్యాంగ్ రేప్ నేరాన్ని సెక్షన్ 70(1) పరిధిలోకి తీసుకొచ్చింది. సెక్షన్ 302 ను (హత్యా నేరం) సెక్షన్ 103 పరిధిలోకి తెచ్చింది.

## అశోక్ నగర్ 28వ డివిజన్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ







అనంతపురం జిల్లా,
జనసముద్రం న్యూస్ , జూలై 01:
అనంతపురం అర్బన్ నియోజకవర్గం అశోక్ నగర్ 28వ డివిజన్ ఏరియా నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల్లో అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు 3000 నుండీ 4000 పెన్షన్ ఇస్తాను అని ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు అశోక్ నగర్ అమ్మవారి చెరువు కట్ట నందు 28వ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. గడపగడపకు అవ్వ తాతలకు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సామాజిక భద్రత, ఎన్టీఆర్ భరోసా మూడు వేల రూపాయల పెన్షన్ ని 4000/- రూపాయలకు పెంచి ఏప్రిల్, మే,జూన్ నెలలకు పెంచిన 1000/- కలిపి జూలైలో 7000/- ప్రతి ఇంటికి తిరిగి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షులు ఈ. రామాంజనేయులు,అనంతపురం పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి వై వెంకట రామయ్య, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు జి.మనోహర్ తెలుగుదేశం యువ నాయకులు షేక్షావలి,తలారి శివ,ఈశ్వరయ్య, తలారి నాగలింగం, డివిజన్లో అవ్వ తాత లు అక్క చెల్లెమ్మలు తదితరులు పాల్గొన్నారు

## యంఎల్ఏ బడేటి చంటి ని సత్కరించిన కాపుసంక్షేమ సేవాసంఘం



జన సముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 1
భారీ ఆధిక్యత తో ఏలూరు యంఎల్ఏ గా విజయం సాధించిన బడేటి రాధాకృష్ణయ్య చంటిని కాపుసంక్షేమ సేవాసంఘం వారు ఘనంగా సత్కరించారు.మణికంఠ గ్రూపు సంస్థల అధినేత గునిశెట్టి రాజేష్ జ్నాపిక తో పాటుగా విద్యార్థులకు అందచేయమని పుస్తకాలు,పెన్నులు ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన వ్యవస్థాపక అద్యక్షులు పులి శ్రీరాములు మాట్లాడుతూ
బడేటి వెంకట్రామయ్య నాయుడు బడేటి శ్రీహరిరావు,బడేటి బుజ్జి లు చేసిన సేవలను కొనియాడారు.బడేటి చంటి మాట్లాడుతూ కాపులచిరకాలవాంఛఏలూరులోకాపులకల్యాణ మండపంనిర్మాణానికిపూర్తిగాసహకరిస్తానన్నారు.తనకు ధారీ విజయన్ని అందించిన ప్రజలకు,కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు చంటి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయకులు సిరిపల్లి ప్రసాద్, యంఆర్డిబలరామ్,మామిళ్ళపల్లిపార్ధసారధి,నారా శేషు ,కంచన రామకృష్ణ, కానాల రామకృష్ణ, పూజారి నిరంజన్ ,యశోధన్ బాబు,చెరుకుతోట రామలక్ష్మణులు,మోటేపల్లి చంద్రశేఖర్,వాసా రాజు,సామర్ల వెంకటేశ్వర రావు,దండిపాటి జగన్మోహన రావు, లింగిశెట్టి శశికుమార్, కురెళ్ళ భాస్కర్,మంచెం వెంకటేశ్వర రావు,నడపన దాన భాస్కర్ బడే సతీష్ నాయుడు,రావూరి మోహన్, కూనిశెట్టి మురళీకృష్ణ విఠాల శేషగిరి పేటీటి రామకృష్ణ ప్రసాద్ ,సంకుల జగన్మోహన రావు లతోపాటుగా వందలాదిగా కాపులు పాల్గొన్నారు-పులి శ్రీరాములు

## "సేవను గుర్తించి నంది అవార్డు"



జనసముద్రం న్యూస్, జూలై 01, విశాఖపట్నం : స్వచ్ఛంత సేవా రంగాలలో రెండు తెలుగు రాష్ట్రాలలో చేతివృత్తులు తో తమ కుటుంబ జీవన సమస్యలను ఎదుర్కొంటూ పిల్లలు విద్యవంతులు కావాలని మంచి ఉద్యోగం చెయ్యాలని తల్లిదండ్రులు ఆలోచన ఉద్యోగ రీతిగా విదేశా వలస వెళ్లిపోవాలని ఆలోచనతో పిల్లలు అలా ఉండడం వలన ఇంకా తల్లిదండ్రులతోనే కుల చేతి వృత్తులు అంతరించిపోతున్నాయి అలా అంతరించిపోకుండా ఉండాలని మొల్లేటి వెంకటరావుగారు ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ "వృత్తి బడి" చేతి పని వృత్తుల శిక్షణలయంగా స్థాపించి కులవృత్తులు చేతివృత్తులు అనుభవం గల వారిని తీసుకొని నిరక్షరాశులకి, డ్వాక్రా మహిళా సంఘాలకి , ఇంటి వద్దే జీవన ఉపాధి సమస్యలతో ఉన్న స్త్రీ పురుషులకు కుటుంబ జీవనోపాధి సమస్యగా ఉన్నవారికి ఈ వృత్తిని శిక్షణ రూపంలో అందజేసి వారికి ఉపాధి మార్గాన్ని చూపిస్తున్న ఎంవిఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ సంస్థ అధినేత మొల్లేటి వెంకటరావు గారు చేసే ఈ ఉచిత శిక్షణ ఉపాధి కల్పన ఇంటి వద్ద పనులు కల్పించడంలో ఇటువంటి చేతివృత్తులు అంతరించిపోకుండా చేస్తున్న కార్యక్రమాన్ని శిక్షణలను అద్భుత నియమంగా గుర్తించి ఇటువంటి ఒకరి అనుభవం వృత్తిని మరొకరికి ఉచితంగా శిక్షణ కల్పించి వారికి ఉపాధి మార్గాన్ని చూపడంతో ఇలా చేయడం వలన రాష్ట్రములో చేతి వృత్తులను కాపాడుతూ కొంతమందికి ఉపాధి ఉద్యోగ మార్గాలలో చూపించేలా ఈ చేస్తున్న ప్రయత్నానికి మొల్లేటి వెంకటరావు గారిని అభినందిస్తూ గుర్తించి మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వహించిన 'గ్లోబల్ అవార్డ్స్ సెలబ్రేషన్స్-2024' గోల్డెన్ నంది అవార్డు మరియు గ్లోబల్ ఇన్‌స్పైర్ అవార్డు కార్యక్రమం రవీంద్రభారతి, హైదరాబాద్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో**ముఖ్యఅతిథిలుగా:**
సిరికొండ మధుసూదన్ చారి.
తెలంగాణ రాష్ట్రం మొట్ట మొదటి అసెంబ్లీ స్పీకర్, (ఎమ్మెల్సీ).
డా.రియాజ్.తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్.
-దినేష్ చెరిపెల్లి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి.ఆర్ గ్రూపు స్మాల్ స్కేల్ యూనిట్స్ సంస్థ అధినేత మొల్లేటి వెంకటరావు గారికి అభినందిస్తూ నంది ఇన్స్పిరేషన్ అవార్డు అందజేసి సన్మానించారు.
ఎం వి ఆర్ గ్రూప్ సంస్థ అధినేత ఎం వెంకటరావుగారు మాట్లాడుతూ ఇలా తెలియజేశారు .. ఎవరైనా జీవన ఉపాధి సమస్యగా ఉన్నవారికి ఈ చేతివృత్తులు శిక్షణ ఉచితంగా నేర్పించి వారికి ఉపాధి మార్గం కూడా మేము చూపించగలమని తెలియజేశారు ఇలా చేతివృత్తి ఒకరి నుంచి ఒకరికి నేర్పించడం వలన చేతివృత్తులు అంతరించిపోకుండా రాష్ట్రంలో కొంత నిరుద్యోగ పేదరికం కూడా నివారించుకోవచ్చు అని ఆయన మాట్లాడారు..

## పింఛన్ల పంపిణీలో ఉద్యోగి చేతివాటం పై ఎమ్మెల్యే ఆగ్రహం



జనసముద్రంన్యూస్, జూలై 1, పల్నాడు జిల్లా, మాచర్ల. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో సచివాలయ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించిన సంఘటన పై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సామాజిక పింఛన్ ను 3,000 రూ.లనుండి 4,000 రూ.లకి పెంచారు. పెరిగిన పింఛను ఏప్రిల్ నెల నుండే అమల్లోకి వస్తుందని తెలపడంతో లబ్ధిదారులకు మొత్తం 7,000 రూపాయలు అందజేస్తున్నారు. మాచర్ల పట్టణంలోని 9వ వార్డు ఎరుకల కాలనీలోని సచివాలయ ఉద్యోగి బాలు నాయక్ లబ్ధిదారులకు 7,000 రూ.లు ఇవ్వకుండా 6,500 ఇవ్వటంతో లబ్ధిదారులు విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . పింఛన్ లబ్ధిదారుల వద్ద చేతివాటం చూపిస్తున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని, వారి వద్ద తీసుకున్న 500 రూ.లు తిరిగి ఇవ్వాలని అన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కమిషనర్ 9వ వార్డులో లబ్ధిదారులతో చర్చించి వారి ఫిర్యాదు మేరకు ఆ ఉద్యోగి ని సస్పెండ్ చేశారు.

## దశదిన కార్యక్రమం లో పాల్గొన్న నాగ సీతారాములు



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్
TPCC సభ్యులు నాగ సీతారాములు గారి యొక్కమామ గారైన గంగుల పుల్లయ్య గారి దశ దిశ దిన కార్యక్రమంలో వారి యొక్క స్వగృహం కల్లూరులో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, పాల్వంచ ఓ బి సి మండల అధ్యక్షులు కట్ట సోమయ్య, ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ భార్గవ్ మరియు ఇమాన్యుల్ పాల్గొన్నారు

## చెరువులకు మర మత్తులు చేపట్టండి

## పోడు భూములకు పట్టాలు ఇవ్వండి



జన సముద్రం ప్రతినిధి, జూలై 1,
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అంకెపల్లి, బోరుకుంట చెరువులకు మరమ్మత్తులు చేయాలని ఎంపిటిసి సిరంగి శంకర్,కాంగ్రెస్ నాయకుడు సార్ల రమేష్ లు కోరారు. సోమవారం రోజున రైతులతో కలిసి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వర్షాకాలంలో అంకె పెల్లి బోర్కుంట చెరువులలో మత్తడలు తెగిపోయి నీరు వృధాగా పోతుందని తద్వారా రైతులు నష్టపోతున్నారని వారన్నారు.అంకెపల్లి చెరువు కింద 70 ఎకరాలు, బోరుకుంట చెరువు కింద 80 ఎకరాలు సాగవుతున్నాయని త్వరగా మరమ్మత్తులు చేయాలని అన్నారు. కిష్టంపేట గ్రామానికి చెందిన 17 ఎస్టి మన్నెవార్ కోలవార్ కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలుగా పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్నారని ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు అందజేయాలని కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram